Postal Regd.No. VSP-142/2009-2011

★ యేసుక్రీస్తు అందరికి ప్రభువు

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

CHRISTAVANAADU
Telugu Fortnightly
RNI APTEL /2006/17980
(REGISTRAR OF NEWS PAPERS FOR INDIA)

Head Office : Flat No. 208, Ramya Residency
Ambedkar Nagar, Arilova, Visakhapatnam-530 040
Andhra Pradesh, India. 0891-2500976, 9490266640.

Branches : Medak (Sadasivpet) & Hyderabad (BHEL)
SKLM (Chilakapalem Jn.), East Godavari (Samalkot Jn.)
e-mail : christavanaadu1@yahoo.co.in / y_kanakaraju1@yahoo.co.in

Published from VISAKHAPATNAM    సంపుటి : 6   సంచిక : 4 & 5   ఎడిటర్ : వై.కనకరాజు    2011 నవంబర్16-30 & డిసెంబర్1-15   పేజీలు : 16   ₹ :10

★ రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము.
★ ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నవి గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు

**★ తండ్రి (మహాదేవుడు) తన కుమారుని (యేసుక్రీస్తు) లోక రక్షకుడుగా ఉండుటకు పంపియుండుట మేము చూచి సాక్ష్యమిచ్చుచున్నాము.**

**★ ఆ 'కాలమున' యెహోవా యెరుషలేము నివాసులకు 'సంరక్షకుడు'గా నుండును**

(గత సంచిక తరువాయి...)

**★ ఆయనే మన పాపములకు శాంతికరమైయున్నాడు; మన పాపములకు మాత్రమే కాదు సర్వలోకమునకును శాంతికరమై యున్నాడు**




**★ ఈ దేవుడు సదాకాలము మనకు దేవుడైయున్నాడు మరణ పర్యంతము ఆయన మనలను నడిపించును.**
**★ ఆయన నా దేవుడు ఆయనను వర్ణించెదను**

యేసుక్రీస్తు ఇచ్చిన ఆజ్ఞను బట్టి ఆయన శిష్యులంగా మేము ఆయనను ప్రకటిస్తున్నాం. ఆయనే మా జీవితాలకు 'సంరక్షకుడు'. అందుకే లోకంలో మాకేదున్నా, లేకున్నా ఆయన ఉన్నారని సంతోషిస్తుంటాం. ఆ సంతోషంతోనే సాగిపోతుంటాం. ఈ ప్రయాణం అనంతం. మా మరణాంతరం ఈ ప్రయాణం ఉంటుంది. తండ్రియైన దేవుని చెంతకు అనగా పరలోకం చేరేవరకూ ప్రయాణం అప్రతిహతంగా సాగుతుంది. ఇప్పటి మా జీవిత ప్రయాణంలో తోడుండి నడిపిస్తున్న ప్రభువైన యేసుక్రీస్తు వారే మమ్మల్ని పరలోకం చేర్చ సమర్థులని బైబిలును బట్టి నమ్ముతున్నాం. **'ఆ పరలోకమే మా గమ్యం. క్రైస్తవులు ఈ లోకంలో ఎక్కడ జీవిస్తున్నా అదే వారికి నూతన యెరుషలేము. క్రైస్తవులు దేవుని ఇశ్రాయేలువారు'.** అందుకే దేవుడు వారికి 'సంరక్షకుడు'గా ఉంటారని బైబిలు చెప్తుంది.

**★ ఆ 'కాలమున' యెహోవా యెరుషలేము నివాసులకు 'సంరక్షకుడు'గా నుండును**

ఆ కాలమునంటే... యేసుని, ఆయన మనుష్యుల కొరకు చేసిన రక్షణ కార్యమును అంగీకరించిన కాలమున అని అర్థం. మనం రక్షించబడాలంటే మనకంటే ఉన్నతుని దగ్గరకెళ్లాలి. ఇది అందరికీ తెల్సిందే. కాబట్టి 'యేసుక్రీస్తు దగ్గరకు చేరిన మమ్మల్ని ఆయన ఎంతమాత్రము త్రోసివేయలేదని ఘంటాపథంగా చెప్పగలం. అందుకు మా జీవితాలే సాక్షి. ఇట్టి సాక్ష్యాలు చూస్తున్న కొలదీ లోకంలో కన్పడుతూనే ఉంటాయి'. ఆయన్ని అంగీకరించి, అనుసరిస్తున్న వారందరిలోను ఇట్టి సాక్ష్యాలు లోకులు చూడగలరు. యేసును నమ్ముటంటే కేవలం మనస్సు మారుటేయని మరోసారి చెప్తున్నా. లోకంలో ఎందరో తమ తాతలు, తండ్రులు ఎరుగని వారిని సహితం నమ్ముతూ కొలుస్తున్నారు. కానీ యేసుని నమ్మేందుకు, ప్రార్థించేందుకు ఎందుకో సంశయిస్తుంటారు. కొత్తగా ఎవరు

9లో..

## 'క్రైస్తవనాడు' ప్రార్థనకు జవాబిచ్చిన 'దేవునికి స్తోత్రము'

**★ తండ్రీ, నీవు నా మనవి వినినందున నీకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాను. నీవు ఎల్లప్పుడును నా మనవి వినుచున్నావని నేనెరుగుదును.**

'క్రైస్తవనాడు' అక్టోబర్ 1-15 పేపర్లో మనోవేదనే.. నివేదనగా! మరియు అస్తవ్యస్థాంధ్ర ప్రదేశ్! పేరట రెండు విషయాలు ప్రచురించాం. వాటిలో రాష్ట్ర పరిస్థితులను చక్కదిద్దమని దేవుని వేడాం. ఆ సంగతి పాఠకులకు విదితమే. దానికి వెంటనే దేవుడు జవాబిచ్చారు. నాటి నుంచి రాష్ట్రంలో సమ్మెల విరమణే గాక బంద్‌ల వేడి తగ్గి చల్లబడింది. పాలన గాడిలో పడుతోంది. ఇది 'క్రైస్తవనాడు' మరియు పాఠకుల ప్రార్థనకు వెంటనే లభించిన దేవుని జవాబన్నది మా నమ్మకం. రాష్ట్రం బాగుంటేనే మనం బాగుంటాం. కాబట్టి అనూహ్యరీతిన ఉత్పన్నమయ్యే ప్రతి విపత్కర పరిస్థితుల వల్ల జనజీవనం అతలాకుతలమౌతున్నప్పుడు ప్రార్థించాల్సిన అవసరం మనకు ఎంతైనా ఉంది. దేవుని నమ్మినవారంగా మన కర్తవ్యమది. ఎవరి నమ్మకాలతో మనకు పనిలేదు. మన నమ్మకం, క్రియలు లోకహితవు కోరాలి. మన విశ్వాసమే మనకు బలం. రాష్ట్రాల సుభిక్షమే మనందరికి కావాల్సింది. మన బ్రతుకు కాలమంతా ఈ ఒరవడి పాటించాల్సిందే. మన తరువాతి తరం వారికి అదే మనం చూపే మాదిరి అనుట అతిశయోక్తి కాదు.




సీనియర్ పాస్టర్ దివంగత 7లో
బి.జె.వి. ప్రసాద్ రెండో జ్ఞాపకార్థ కూటమి

పి.డి. సుందర్రావు X రంజిత్ ఓఫీర్ మళ్లీ మొదలైన గొడవ 11లో

సవాళ్లు చేస్తున్న సాక్ష్యం లేనోళ్లు?! 4లో

మిషనరీలు ముష్టోళ్లు?! పిల్లలు కోటీశ్వరులా! 5లో

దెయ్యాలున్నాయా? చూచారా! 10లో



'సంఘమిత్ర' దంపతులకు సన్మానం!

శ్రీమతి పద్మలత సుకుమార్ ఇక లేరు 16లో

మర్మబోధకులా? అది మన కర్మ!



*లోకోక్తులు:* ❖ కాలాన్ని వృధా చేయడమంటే నిన్ను నువ్వు దోపిడీ చేసుకోవడమే. -గౌతమబుద్ధుడు
❖ ఎదుటివారిని చూసి ప్రేమపూర్వకంగా నవ్వగలిగితే అదే వారికి నువ్విచ్చే అందమైన బహుమతి -మదర్ థెరిస్సా




## న్యాయస్థానాల నిర్ణయాలు...



- ప్రజల్లో ఆనందం
- నాయకుల్లో అలజడి
- అవినీతిపరుల గుండెల్లో గుబులు

ఇవి దేశ వ్యాప్తంగా న్యాయస్థానాల తీర్పుల వల్ల జరుగుతున్న చర్చలు. ఆ తీర్పులు కొందరికి మోదం.మరి కొందరికి ఖేదం. అన్యాయం, అక్రమాలు ఎల్లకాలం సాగవన్నది ఈ తీర్పుల వల్ల నిరూపణ అయ్యిందని ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. అవినీతికి పాల్పడితే ఎంతటి వారికైనా జైలు జీవితం తద్వారా చిప్పకూడు తప్పదని చెప్పుకుంటున్నారు. కోర్టుల దయవల్ల ఘనులన్పించుకున్న వారెందరో ప్రస్తుతం జైల్లో ఉన్నారు. మరి కొందరు లైన్లో ఉన్నారు.. జైలు జీవితం, చిప్పకూడు రుచి చూచేందుకు.


★ సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరము

# బ్లోయర్స్ ప్రొటెక్షన్ చట్టాన్ని తీసుకొస్తామన్న ప్రధాని



సమాచార చట్టాన్ని మరింత పటిష్టంగా అమలు చేయడానికి మరోచట్టాన్ని తేనున్నామని ప్రధాని మన్మోహన్ అన్నారు. కేంద్ర సమాచార కమిషనర్ల రెండు రోజుల సమావేశాన్ని ఢిల్లీలో ప్రారంభించిన ప్రధాని సమాచార హక్కు చట్టాన్ని ఉపయోగిస్తున్న వారిని బలపరిచే విజిల్ బ్లోయర్స్ ప్రొటెక్షన్ చట్టాన్ని తీసుకువస్తామని అన్నారు.

# కమ్యూనికేషన్ అభివృద్ధికి బాట : చంద్రబాబు



తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు ఓ చానల్లో మాట్లాడుతూ ప్రజల్లో కమ్యూనికేషన్ వల్ల అభివృద్ధి జరుగుతుందన్నారు. ఒకప్పుడు ఫోన్లు ప్రభుత్వాధీనంలోనే ఉండేవన్నారు. అప్పటి భారత ప్రధాని వాజ్‌పేయితో జరిగిన చర్చల్లో కమ్యూనికేషన్ వ్యవస్థ ప్రజల అభివృద్ధికి బాటలు వేస్తుందన్నారు. అందుకు టెలిఫోన్ వ్యవస్థలోకి ప్రవేటీకరణను అనుమతించాలి. ఎట్టకేలకు అది అమలైంది. సెల్‌ఫోన్లు వచ్చాయి. ప్రతి వారికి ఇంకొకరితో దగ్గర సంబంధాలేర్పడ్డాయి. అనేక రకాల అభివృద్ధికి అది బాటలు వేసింది. అమెరికాలాంటి దేశాల అభివృద్ధికి కొన్ని వందల సంవత్సరాలు పట్టింది. కానీ మనమైతే గడచిన 20 ఏళ్లనుంచే అభివృద్ధి మొదలై తారాస్థాయి వైపు పరుగెడుతుందన్న విధాన చంద్రబాబు చెప్పుకొచ్చారు.

**లోకోక్తి :** ❖ సమయం తక్కువగా ఉన్నా, నిర్ణయాలు నిదానంగానే ఉండాలి.

బైబిల్ ప్రకారం నిరూపించడానికి రెడీ 'క్రైస్తవనాడు'

# ... వాడు క్రైస్తవుడే కాడు!

భార్యను విడిచినవాడు క్రైస్తవుడే కాడు అని గత 'క్రైస్తవనాడు' పేపర్లో వ్రాసింది లేఖన సత్యము. కొందరు బుద్ధిహీనులైన బోధకులు భార్యకు విడాకులిచ్చి మరో పెళ్లి చేసుకొనుట తప్పెలా అవుతుంది? ఇల్లు పడిపోతే మరో ఇల్లు కట్టుకోరా? అని ప్రశ్నిస్తున్నట్లు తెలుస్తోంది. అట్లాంటి పనికి మాలిన ఉపమానాలు చెప్పి సమర్థించుకుంటున్నారనీ తెలుస్తోంది.

**"క్రైస్తవనాడు' వ్రాసిందే లేఖన సత్యము'** ఈ విషయంపై బైబిలు ప్రకారం వివరణ బ్రదర్ వైకెయార్ ఇవ్వనున్నారు. చదివి గ్రహించండి. బుద్ధిహీనులైన దుర్బోధకులకు తగురీతిన బుద్ధి నేర్పండని మావలే రాష్ట్రంలోనున్న పాఠకులందరిని కోరుతున్నాం. - విశాఖ ప్రాంత 'క్రైస్తవనాడు' పాఠకులు.




**1 అక్టోబర్** ❖ క్రీ.శ. 1908లో హెన్రీఫోర్డ్ కంపెనీ 'యూనివర్సల్ కార్' పేరుతో మొదటి సారిగా జనబాహుళ్యానికి అందుబాటులోకొచ్చింది.

**2 అక్టోబర్** ❖ మహాత్ముని జననం. లాల్ బహదూర్ శాస్త్రి జననం కూడా!

**9 అక్టోబర్** ❖ క్రీ.శ. 1962లో 70 ఏళ్ల బ్రిటిష్ పాలన నుంచి ఉగాండా దేశం విముక్తిపొంది స్వతంత్ర దేశంగా గుర్తించబడింది.

**12 అక్టోబర్** ❖ క్రీ.శ. 1811లో స్పెయిన్, అర్జెంటీనాల నుంచి పెరుగ్వేదేశం, క్రీ.శ.1822లో పోర్చుగల్ పాలన నుంచి బ్రెజిల్‌దేశం స్వతంత్ర దేశాలుగా ప్రకటించుకున్నాయి.

**13 అక్టోబర్** ❖ క్రీ.శ. 54లో రోమన్ చక్రవర్తి క్లాడియస్ తన భార్య అగ్రిప్పినాచే ఇవ్వబడిన విషపూరిత పుట్టగొడుగులు తిని చనిపోయాడు.

**21 అక్టోబర్** ❖ క్రీ.శ. 1879లో థామస్ ఎడిషన్ కార్బన్‌తో కూడిన ఫిలమెంటుగల బల్బును విజయవంతంగా పరిక్షించారు.

**24 అక్టోబర్** ❖ క్రీ.శ. 1861లో మొదటి ట్రాన్స్‌కాంటినెంటల్ టెలిగ్రాంను అమెరికాలో శాన్‌ఫ్రాన్సిస్కో నుంచి వాషింగ్టన్ డిసికి పంపారు. కాలిఫోర్నియా ఛీఫ్ జస్టిస్ అమెరికా ప్రెసిడెంట్ అబ్రహాం లింకన్‌కు పంపారు.

# పాస్టర్ శివ శంకర్ లాజరస్‌కు మాతృవియోగం





కీ.శే. శ్రీమతి నారాయణమ్మ



**విశాఖపట్నం :** పాస్టర్ శివ శంకర్ లాజరస్ తల్లి శ్రీమతి నారాయణమ్మ ప్రభువు నందు నిద్రించారు. ఆమె ఎన్.ఎమ్.సి. హెచ్ స్కూల్‌లో ఆయాగా పనిచేస్తున్నారు. ఆమే మొదట ప్రభువును నమ్మారు. తన కుమారుని మార్పుకై తపించేవారు. ఆమె మొరవిన్న దేవుడు ఆమె కుమారుని మార్చుటయేగాక తన సేవలో వాడుకుంటున్నారు. సీయోను ప్రార్థనా మందిరానికి ఆయన కాపరికూడాను. సువార్తల్లో ఆయన తన టీమంతటితో ముమ్మరంగా పాల్గొంటుంటారు. అందు కొన్ని 'క్రైస్తవనాడు' పాఠకులకు విదితమే. ఆమె తల్లి ప్రభునందు నిద్రించిన రోజు, తర్వాత జరిగిన జ్ఞాపకార్థ కూటమిలోను చాలామంది సేవకులు పాల్గొన్నారు. శివకు 'పాత జీవితంలో' పరిచయస్థులైన సేవలో మునుపటి కంటే ఎక్కువగానే పాస్టర్ శివ శంకర్ లాజరస్‌ను వాడుకోవాలని కూడిన సేవకులు అభిప్రాయపడ్డారు. అందుకోసం ప్రార్థిస్తామన్నారు. పాల్గొన్న నాయకుల్లో తెదేపా ఫ్లోర్‌లీడర్ నల్లూరి బాస్కరరావు, శివకు మునుపటి దినాల్లో బాక్సింగ్‌లో గురువుగా చెప్పుకొనే మొండి రామక్రిష్ణ, కాళ్లచిన్న, ఏ.యు. హైస్కూల్ హెచ్‌ఎమ్ సలోమి, 'క్రైస్తవనాడు' ఎడిటర్ బ్రదర్ కనకరాజు తదితరులున్నారు. పాస్టర్



పాస్టర్ ప్రసాద్ రావు



బ్రదర్ రాజ్‌కుమార్



అడ్వకేట్ రాజ్‌కుమార్



సిస్టర్ సలోమి




బ్రదర్ వై. కనకరాజు

వారూ అధికంగానే వచ్చారు. రాజకీయనాయకులు వచ్చి ఓదార్చారు. క్రైస్తవునిగా మారిన శివ శంకర్ లాజరస్ జీవితం వారందరిని ఆలోచనలో పడేసిందని అక్కడున్న కొందరు అనుకొనుట ఎంతైనా అభినందించదగినదని విశ్వాసులు చెప్పుకున్నారు. ఆయన తల్లిని గూర్చి ఆమె పనిచేస్తున్న (సర్వీసు ఇంకాఉంది) స్కూల్ టీచర్లు మంచి సాక్ష్యమిచ్చారు. సమాధి కార్యక్రమానికి, తర్వాత జరిగిన కూటమిలోను వాక్యమందించారు పాస్టర్ పరవస్తు సూర్యనారాయణ రావు. కార్యక్రమంలో విశ్వాసుల్లో కొందరికి చీరలు పంపిణీ చేసారు పాస్టర్ శివ శంకర్ లాజరస్. ప్రభువు రాబోవు రోజుల్లో తల్లి లేదన్న బాధను మరిపించి తన ప్రసాదరావు కూటమిని నడిపించారు. అడ్వకేట్ రాజ్‌కుమార్ తన పలుకులను వినిపించారు. ఆయనే శివ శంకర్ లాజరస్, ఆయన తల్లిని ప్రభువులోకి నడిపించారని తెలిసింది. శివ శంకర్ లాజరస్ పాత మిత్రుడు రాజ్‌కుమార్ తన మాటలను పంచుకున్నారు. ఈయన హత్యా నేరంపై జైలుశిక్ష అనుభవించినవారే. ఇప్పుడు క్రైస్తవునిగా మారి సేవకునిగా వాడబడుతున్నారు. పాస్టర్ శివ శంకర్ లాజరస్ క్రీస్తుకు పూర్వం, క్రీస్తులో ప్రస్తుత జీవితం ఆశ్చర్యకరమని విశ్వాసులు చెప్తుంటారు. అందుకు సంబంధించిన వివరాలతో ఓ పుస్తకమే ముద్రించారు ఆయన్ను అభిమానించే వారు.

హైద్రాబాద్ కేంద్రంగా బైబిల్ టెక్నాలజీ నడుపుతూ సేవచేస్తున్న!

# బొంకూరి బొంకులు?



● యేసు దేవుడే కాడంటూ రాసారు! ● మరికొన్ని రాతలూ రాసారు?

● యేసు దేవుడు కాడంటూ ఓ ముస్లిం రాసిన పుస్తకానికి కితాబిచ్చారు.

క్రీస్తును ప్రకటించాల్సినవారే ఇలా ఉండుట సమంజసమాయని ప్రశ్నిస్తున్న వారనేకులు!

సంచలనాత్మక వివరణలు నూతన సంవత్సరంలో....



హైద్రాబాద్, పాలకొల్లు కేంద్రాలుగా సేవ చేస్తున్న!

# ప్రొ. ఎఫ్రాయిమ్ (ఎస్.ఎమ్. నాయుడు) దుర్బోధలు?

● యేసుక్రీస్తు నామమే తప్పని చెప్తారు

● శనివారమే ఆరాధనా దినమంటారు. ఇలా ఎన్నోరాతలు రాసారు!

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



సంపుటి:6 సంచిక:4&5 16-30 నవంబర్ & 1-15 డిసెంబర్ 2011

★ ★ ★

# అభద్రత!

నేటి సమాజంలో అత్యధిక శాతం వారిని పట్టి పీడిస్తున్నది 'అభద్రత' అంటే కాదనుట బహుకష్టం. భార్యభర్తల మధ్య, ఎదిగిన బిడ్డలు తల్లిదండ్రుల మధ్య, చదువుల్లో ఇలా ఒకటనేదేమిటి అన్నింట్లోనూ కన్పడుతుంది 'అభద్రత'. దాన్ని అధిగమించాలంటే 'సాధించగలం' అన్న బలమైన నమ్మకం ఉండాలి. ఆధ్యాత్మికులకైతే దేవుడు తోడున్నాడన్నదే భద్రతనిస్తుంది. బహుబలీయంగా జీవితాన్ని నడుపుతుంది. భద్రతలోగల మాధుర్యాన్ని అనుభవింపజేస్తుంది. రేపు ఎలా? అన్న ఆలోచనే రానీయదు. నిన్నటి కంటే నేడు నా జీవితాన దేవుడెట్టి కార్యాలను చేసారో అన్నది చూచుకొనేట్లు చేస్తుంది. తద్వారా దేవునికి కృతజ్ఞతా స్తుతులు చెల్లింపజేస్తుంది. కనబడని దేవుని యెడల అట్టి కృతజ్ఞతలు కలవారు కనబడే మనుష్యుల యెడలా అట్టి మనసే కలిగుంటారు. అలాంటి వారే సమాజాన్ని ప్రభావితం చేయగలరు. ఆదర్శప్రాయులుగా జీవించగలరు. ఇతరులకు మాదిరికరంగా ఉంటారు. క్రీస్తునంగీకరించిన మనకైతే దేవుడు నిరంతరం బైబిలు ద్వారా 'భద్రత' కలిగిస్తూనే ఉన్నారు. బైబిల్లో గల వాక్యాలే మనకు ఆరోగ్యాన్నిస్తూ ఆశీర్వాదాన్ని తెస్తుంటాయి. మనకోసం దైవకుమారుడైన యేసే దేవునికి విజ్ఞాపన చేస్తుంటారని బైబిల్లో చెప్పబడింది. అంతకు మించిన 'భద్రత' మనకెవరివ్వగలరు? ఆలోచించాలి! రేపటి గూర్చిన చింత మనకొద్దు అన్న మన ప్రభవైన యేసుక్రీస్తు వారే మనకు 'భద్రత' కల్గిస్తుండగా మనలో అనేకులకు 'అభద్రత' ఏల? అభద్రతగా ఉంటూ రేపటిని గురించి చింతిస్తూ, ధనముంటే చాలు రేపటికి మనకు భద్రతుంటుందని నమ్మినవారు, ధనం కోసం సేవను 'వ్యాపారంలా' మార్చేవారు క్రైస్తవులు కాజాలరు. ఇది బైబిల్లో పట్టున్నవారి అభిప్రాయం.

వై.కె.

★ "ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము...... మా కొరకు ప్రార్థించుడి"

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం 88

బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట

"క్రైస్తవనాడు" ద్వారా అనేకులకు మేలు కలుగుటకై విజ్ఞాన విషయాలను అనగా నేటి వరకూ సైన్స్ సాధించిన ప్రగతిని గూర్చి వివరిస్తూ, ఆ ప్రగతి అంతయు దేవుని అనంత జ్ఞానంలో కొంతమాత్రమే అని తెలలియజేప్పుటకు చేయు ప్రయత్నమే ఈ "దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం" శీర్షిక ముఖ్యోద్దేశము.



– వై.ఎల్. రవిరాజు

మనిషి పరిశోధించుట ఎప్పుడు మొదలు పెట్టాడో తెలియదుగాని నిరంతరంగా సాగుతూనే ఉంది. ఏదో పరిశోధన పేరిట అనేక ఆవిష్కరణలు చేస్తూనే ఉన్నాడు. అందులో ముఖ్యమైన పరిశోధన ఈ విశ్వ ఆవిర్భావం ఎలా జరిగింది? అందుక్కారణాలు ఏంటి? ఈ క్రమంలోనే మరనేకమైన ఆవిష్కరణలు. ఇలా జరుగుతూనే ఉంటాయి. ఎప్పటికి అంతమయ్యేనో ఎవరికీ తెలియదు. ఇంత అద్భుత బ్రహ్మాండాన్ని ఎవరైనా చేసారా? లేక యాధృచ్ఛికమా? అనే అంశాలపై అనేక తర్జన భర్జనలు జరుగుతూనే ఉన్నాయి. కొందరు ఏకాభిప్రాయాలతో ఉంటే, మరికొందరు భిన్నాభిప్రాయాలతో ఉన్నారు. ఆధ్యాత్మిక వాదులు మాత్రం దేవుడే ఈ అనంతసృష్టిని చేసారన్నది నమ్ముతారు. అది వారి ప్రగాఢ విశ్వాసం. కాని నమ్మకం వేరు, నిరూపణ వేరు. శాస్త్రజ్ఞులు నిరూపితమైన వాటినే నమ్ముతారు. ఆ దిశగా మనం కూడా ఓ సారి ఆలోచిద్దాం.

ఏదైనా ఒక వస్తువును ఎవరైనా ఆవిష్కరిస్తే అది ఉపయోగపడాలనే కనుగొంటారు కదా. ఆ వస్తువు వల్ల ఏఏ ఉపయోగాలు ఉన్నాయి? వాటి వల్ల కలిగే లాభాలు ఏంటి? ఆ పరిశోధకుడు ఏ అవసరత లోటుతో కనుగొన్నాడు? ఆ పరిశోధకుడు నిజంగా కనుగొన్నాడా లేక ప్రజలను మభ్యపెడుతున్నాడా? లేక కనుగొని ధన సంపాధనకు అలా ప్రకటిస్తున్నాడా? ఆ పరిశోధకుడి పుట్టు పూర్వోత్తారాలేంటి? ఇలా అనేక విషయాలను తెలుసుకొని ఒక క్రమ పద్ధతిలో ఆవిష్కరిస్తారు. చిన్న ఉదాహరణ మీకోసం... భూమి బల్లపరుపుగా లేదు గుండ్రంగా ఉందని చెప్పినందుకే శాస్త్రవేత్తను చంపేసిన లోకం మనది. అది నిజమని నిరూపితమైనప్పుడు నమ్మారు. గాని అప్పటికే ఘోరం జరిగి పోయింది. నిర్ధాక్షిణంగా చంపేశారు. కాబట్టి సరియైన నిరూపణలు లేకపోతే నమ్మని లోకంలో మనమున్నామని మర్చిపోకూడదు. సృష్టిని మనిషి చేయలేదు. అది మనకు తెలుసు. సృష్టి ఆవిర్భావం తర్వాతే మనిషి పుట్టాడని మనకు తెలుసు. ఇది నిరూపించబడింది. అంటే మనిషి కన్నా ముందే ఎవరో ఉన్నారని అర్థమౌతుంది. మనిషి మాత్రం కాదు. భూమి, సూర్యుడు, చంద్రుడు, ఇతర గ్రహాలు, నక్షత్రాలు యాధృచ్ఛికంగా పుట్టాయంటే నమ్మ వీలుకాదు. అసంభవం కూడా. వాటంతట అవి క్రమం తప్పకుండా తిరుగుతున్నాయంటే వాటికి ఒక నియమం ఉందని అర్థమౌతుంది. ఆ నియమం ఏర్పరిచిన వారు, వాటిని సృష్టించిన వారు ఒకరుండాలి. బైక్ గాని, కారు గాని వాటంతట అవే వెళ్లవు. అలా వెళ్లే టెక్నాలజీకి రాబోవు రోజుల్లో మనం వెళ్లవచ్చేమో గాని వాటికి నియమ నిబంధనలు ఏర్పాటు చేసిన వారుండాలి. లేకుంటే వాటంతట అవే నియమాలను ఏర్పరచుకోవు కదా. అలా ఏర్పరుచుకొనే అవకాశం వాటికి లేదు. కాబట్టి ఈ సృష్టిని ఓ తెలియని శక్తి నడిపిస్తుందని అర్థమౌతుంది. అది తెలియని శక్తేంకాదు. తెలిసిన, మనలో వెలసిన శక్తేనని నేనంటాను. సృష్టిని నడిపిస్తున్న ఆ శక్తే మనల్నీ నడిపిస్తుందని చెప్పుటలో సందేహమక్కర్లేదు. ఆ శక్తే దేవుడు. దేవుడు అంటే ఆయనో ప్రత్యేకమైన వారేంకాదు. మనలో ఇటువంటి ఆలోచనలు రేకెత్తిస్తున్న ఒకే ఒక వ్యక్తి.. అదృశ్యమైన దేవుని శక్తి. ఎందుకంటే మనకు కలిగే ఆ ఆలోచనల గూఢాంశాల ద్వారానైనా తన్ను తెలుసుకొంటారని దేవుని ఆశ. కాని ఆ ఆలోచనలోనే ఉండిపోతున్నారే గాని గూఢాంశం తెలుసుకోలేకున్నారు. ఇది ఎంతో బాధాకరం. అలా అనేకులు చీకటిలోనే ఉండిపోకుండా మనవంతు కృషి మనం చేయాలి. వారిని వెలుగులోకి తీసుకురావాలి.

## ప్రకటన

మీరు చందా కట్టిన తర్వాత 'క్రైస్తవనాడు' పేపరు అందకపోతే ఆ విషయాన్ని విశాఖలోగల ముఖ్య కార్యాలయానికి తెలియజేస్తూ వెంటనే 'ఉత్తరం' వ్రాయండి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. మీరు తప్పక ఈ విషయంలో సహకరించగలరని ఆశిస్తున్నాం. ఉత్తరం వ్రాయలేని వారు కనీసం ఫోన్/ఎస్ఎమ్మెస్ ద్వారానైనా 9490266640/9346960601 నెంబర్లకు తెలపండి. చందా/ అడ్వర్టైజ్‌మెంట్ ద్వారా సహకరిస్తున్న వారికి మెరుగైన సేవలందించుట కొరకే ఈ ప్రకటన. -ఎడిటర్

**గమనిక :** మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు.

మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ★ ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగబోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరల రప్పించును

వై.కనకరాజు, వై.ఎల్. రవిరాజులు వ్రాస్తున్న ప్రతి వివరణ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న బైబిలు వాక్యాన్ని బట్టి వై.కె.రాజు, వై.ఎల్. రవిరాజుల రచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

**CHRISTAVANAADU ON LINE A/C** Current Account No. : 13 96 111 00 00 00 52
Andhra Bank, Adarsh Nagar Branch, Visakha-530 040.

క్రైస్తవనాడులో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తి గత అభిప్రాయాలు మాత్రమే. పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

సం॥ చందా ₹ 200/-. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!** చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం భాధ్యత వహించలేం. చందాలు ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకోండి. వెంటనే ఈ దిగువ నంబర్లకు తెలియజేయండి. మీరలా చేయుట వల్ల మోసగాళ్లను అరికట్టవచ్చు. -ఎడిటర్.

**ఫోన్స్: 9490266640, 9346960601.**

క్రైస్తవనాడు విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి.మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకొండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి.

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్: వై.ఎల్. రవిరాజు



## సత్యవాణి టి.వి. ప్రసంగీకులు క్రీస్తునందు సహోదరులు జాషువా గూటం గార్కి 'క్రైస్తవనాడు' కృతజ్ఞతలు!

తూర్పు గోదావరి జిల్లా బిక్కవోలులో స్కిన్నర్స్ గార్డెన్ బైబిల్ కాలేజీ వారిచే ముఖ్య అతిథిగా సహో. జాషువా గూటం గారు ఆహ్వానింపబడ్డారు. ఆయన తన ప్రసంగానికి ముందు 'క్రైస్తవనాడు'ను గురించి ఆహూతులకు చెబుతూ మంచి సాక్ష్యాన్నిచ్చారు. దాన్ని బట్టి 'దేవునికి స్తోత్రము' చెల్లిస్తూ వారికి, వారి కుటుంబానికి మా కృతజ్ఞతలు చెబుతున్నాం. -'క్రైస్తవనాడు' కుటుంబం.

## లోకం పోకడ


ఒకరు బ్రతికున్నప్పుడు కనీసం వారు చేసినవైనా చెప్పుకోరు.. ఇతరులకు చెప్పరు. అదే వారు చనిపోయిన తర్వాత అక్కడున్న వారందరితోనూ చేసినవే కాదు, వారు చేయని వాటిని గూర్చి కూడా చేసినట్లు తెగ చెబుతుంటారు. ఇది లోకం పోకడ! క్రైస్తవులమైన మనం మాత్రం అలా ఉండక, బ్రతికున్న దినాల్లోనే ఎవరైనా చేసిన మంచి కార్యాలను గూర్చి అనేకులతో చర్చించాలి. చెడు కార్యాలను గూర్చి మరనేకులు చేయకుండేట్లు హెచ్చరించాలి. మన మాట అవునంటే అవును. కాదంటే కాదు అన్నట్లు ఉండాలి. ఇది యేసు మనకు నేర్పిన, చూపిన మాదిరి. - బ్రదర్ వైకెయార్

## రెవ.ఎం.జాన్‌పాల్ ప్రసంగీకులుగా

# ఉజ్జీవ సువార్త సభలు




*అనకాపల్లి:* కుంచంగి గ్రామంలోనున్న బెతస్థా బాప్టిస్ట్ చర్చిలో ఉజ్జీవ సువార్త సభలు రెండు దినాలు జరిగాయి. ముఖ్యప్రసంగీకునిగా రెవ.ఎం.జాన్‌పాల్ ఆహ్వానించబడ్డారు. ఈయన విశాఖలో సబ్బవరం ప్రాంతంలో సేవచేస్తున్నారు. ఎపిసిసి తదితర సంస్థల్లో పలురకాల హోదాల్లో పనిచేసారు. 'క్రైస్తవనాడు' పాఠకులకు పరిచయస్తులైన క్రైస్ట్‌కేర్ అండ్ క్యూర్ మినిస్ట్రీస్ అధినేత బిషప్ ఎం.మోహన రావుకు ఈయన సోదరులు. అలాగే దివంగత పాస్టర్ బి.జె.వి.ప్రసాద్, డా.డేవిడ్ కిరణ్ కుమార్‌లకు బంధువు. రెవ.జాన్‌పాల్ స్వతంత్రంగా ఉంటూ తన సేవను కొనసాగిస్తుంటారు. గత పదేండ్లుగా సబ్బవరం ప్రాంతంలో సేవచేస్తూ ఆ ప్రాంతీయులతో స్నేహంగా ఉంటుంటారు. తనమన తేడాలేకుండా అందరినీ కలుపుకుపోతుంటారని విశ్వాసులంటారు. ఈ ఉజ్జీవ సభల్లో రెవ.ఎం.జాన్‌పాల్ వాక్యమందించారు. ప్రాంతీయులను బలపర్చారు. దేవరాపల్లి ప్రాంతంలో పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులైన బి.సాలోమోను రాజు, చోడవరం పాస్టర్స్ ఫెలోషిప్ సెక్రటరీ జి.జే. సుందర్‌సింగ్ తదితరులు వేదికనలంకరించారు.



*లోకోక్తులు:* ❇ నిజం చెప్పకపోవడం 'అబద్ధం'. అబద్ధాన్ని నిజం చేయాలనుకోవడం 'మోసం'. - త్రివిక్రమ్, సినీ దర్శకరచయిత.

❇ సంతృప్తిని మించిన సంపద, దురాశను మించిన దరిద్రం లేనేలేదు. - ఓ చిత్రంలో అక్కినేని

## క్రైస్తవ టి.వి. ఛానళ్లు సువార్తకా? క్రైస్తవులను బలపర్చుటకా?

క్రైస్తవ టి.వి. చానళ్లు క్రైస్తవులను బలపర్చుటకేనని ఆయా చానళ్లవారే చెబుతున్నారు. వాటిలో మాట్లాడే కొందరు బోధకులు మాత్రం.. ఆయా ఛానళ్ల ద్వారా క్రైస్తవేతరులకు సువార్త చెబుతున్నామన్న భ్రమలో ఉన్నారు. ఇదీ నేటి విశ్వాసుల చర్చ.

## దేవుడు ఇచ్చేది X సాతాను ఇచ్చేది

దేవుడు మనకు వాక్యమిచ్చారు... సక్రమ ఆస్తులూ ఇస్తారు..
ముగింపు పరలోకమే.

సాతాను లోక మహిమ ఇస్తాడు.. అక్రమ ఆస్తులు పోగవుతాయి..
ముగింపు నరకమే!

ఇప్పటికే దీనికెందరో సాక్ష్యులుగా కనబడుతున్నారు. మీకేది కావాలి? మీ ఆలోచనే మిమ్మల్ని గమ్యం చేరుస్తుంది. -బ్రదర్ వైకెయార్

## పొద్దుపొడిచినప్పట్నుంచి పడుకొనేవరకు ఒకటే ఆరాటం... బతుకు పోరాటం!

లోకమహిమ పొద్దుపొడిచినప్పట్నుంచి పడుకొనేవరకు నిన్ను నడుపుతుందా? నీవు చేయాలనుకున్నవి చేయకుండా లోకమహిమే తనిష్టప్రకారం పనుల వెంట నిన్ను పరుగులెత్తిస్తుందా? అయితే జాగ్రత్తపడు! లేకుంటే లోకాశల వల్ల వచ్చే అవిశ్రాంత జీవితంతో ఈ లోకాన తలమునకలై'పోతావు'! పరలోకానికి దూరమౌతావు.

ప్రతి దినాన్ని దేవుడు నిర్ణయించినట్లు నీ జీవితంలో గడపాలి. అప్పుడే యేసు ఇచ్చు సమాధానమంటే ఎలా ఉంటుందో నీకు తెలుస్తుంది. ఆ సమాధానంతో కూడిన జీవితమే మరనేకులను యేసునొద్దకు నడిపిస్తుంది. క్రైస్తవజీవితమంటే ఇదే కదా! - బ్రదర్ వైకెయార్.

## సవాళ్లు చేస్తున్న సాక్ష్యం లేనోళ్లు?!

దేవుని జ్ఞానంలేనోళ్లు, బుర్రకొచ్చింది బోధిస్తున్న, బోధించినోళ్లు, చాలెంజ్‌లు చేస్తున్నారు! ఇది రాష్ట్రవ్యాప్తంగా వాక్యాసక్తిగల క్రైస్తవుల్లో జరుగుతున్న చర్చ! అట్టి వారికి బుద్ధిచెప్పాలి. వారి దుర్బోధల్ని ఖండించాలి. తగు వివరణయిచ్చి వారి నోళ్లు మూయించాలి. వారి అభిమానులను యేసు వైపు మళ్లించాలన్న కోరిక బహుబలంగా వాక్యాసక్తుల్లో ఉంది. వారి కోరిక అతి త్వరలో తీరాలన్నదే వారి ప్రార్థనల్లో ముఖ్యాంశమైందనీ తెలుస్తోంది. అది 'క్రైస్తవనాడు' దృష్టికి వచ్చింది. కాబట్టి మా వంతు ప్రయత్నం మేమూ చేస్తాం. అందుకు మీ సహాయ సహకారాలు కోరుతున్నాం. వీలునుబట్టి వాటిపై వివరణలిస్తాం. మేమిచ్చు వివరణలు బైబిలును బట్టి ఉంటాయి. అందు మీకేమైనా సందేహాలు, ప్రశ్నలు ఉత్పన్నమైతే వాటిని సవివరంగా వ్రాసి, 'క్రైస్తవనాడు' విశాఖ కార్యాలయానికి మాత్రమే పంపగలరని కోరుతున్నాం. - ఎడిటర్

## బుద్ధిహీనులు.. భ్రష్టులు

చర్చ్ (సంఘం పేరున ఓ మానవ నిర్మిత కట్టడం) లేనివారు క్రీస్తును ప్రకటించరాదంటున్నారు కొందరు. వారే బుద్ధిహీనులు... భ్రష్టులు! కాదనగలరా? - బ్రదర్ వైకెయార్

## చాకిరేవు

-ఎడిటర్

# మిషనరీలు ముష్టోళ్లు? పిల్లలు కోటీశ్వరులా?!

## మిషనరీ అంటే అర్థం మారుతోందా?!

**విదేశీ సొమ్ముల కొరకు దొరల పంచన చేరి దండుకొంటూ దొంగలెక్కలు చూపనివారున్నారా? దొంగలెక్కలు చూపేవారు దొంగలేకదా! దొంగలు క్రైస్తవులవరు. యధార్ధంగా సేవచేస్తూ దొంగలెక్కలు చూపనివారే క్రైస్తవులు. అట్టివారి క్రియలే దేవుని మహిమపరుస్తాయి.**

అనాధలంటూ సంబంధంలేని ఇతరుల పిల్లల్ని చూపి ముష్టెత్తుకుంటారు. ఆ పిల్లల బట్టి విదేశీ స్వదేశీయుల ధనంతో వీరు, వీరి పిల్లలు విలాసవంతమైన జీవితాలు గడుపుతుంటారు. ఇతరుల యొద్ద ముష్టెత్తుకొని అనాధలను పెంచమని బైబిల్లో ఎక్కడా లేదు. ఏ తండ్రీ తన బిడ్డలకు అలా ముష్టెత్తి అనాధలను పెంచమని చెప్పడు. భూమ్మీదున్న తండ్రులే అలా ఉంటే పరలోకపు తండ్రియైన దేవుడు అలా చెబుతారా? ఆలోచించాలి! అలా చెప్పలేదని బైబిలు చదివి గ్రహించిన వారికి సుళువుగానే తెలుస్తుంది. వెంటనే తెలుసుకోవాలంటే కార్యాలయానికి ఉత్తరం వ్రాయండి. లేకుంటే బైబిలును బట్టి అందుకు సంబంధించిన వివరణ వీలును బట్టి ఇస్తాం.

ఇతరుల పిల్లల్ని అనాధలుగా చూపుతారేగాని వారితో బాటు వీరి పిల్లల్ని కలిపి చూపరు. వీరి పిల్లలేం కోటీశ్వర్లా? లేక లక్షాధికార్లా? తండ్రే ఇతరుల వద్ద ముష్టెత్తుకుంటుంటే వీరి పిల్లలూ అదే ముష్టిసొమ్ముతినట్లేదా? ముష్టోళ్ల పిల్లలకింతటి దర్పమా? అంటూ వీరి షోకులు, పొగరు చూచిన వారెందరో చర్చించుకుంటున్నారు. ఇదే నేటి అనాధశరణాలయాలు నడిపే అనేక క్రైస్తవ మిషనరీల జీవితసాక్ష్యమంటూ రాష్ట్రవ్యాప్తంగా విశ్వాసులూ, కాపర్లలోనేగాక క్రైస్తవేతరుల్లోనూ బహిరంగంగానే చర్చలు జరుగుతున్నాయి.

ఇవన్నీ వింటున్నప్పుడు, చూస్తున్నప్పుడు 'మిమ్మల్ని బట్టియేగదా నా నామము అన్యజనుల మధ్య దూషింపబడుతుందని' ఆనాడే పలికిన యేసు మాటలెంత అక్షర సత్యాలోగదా అన్పిస్తుంది. దాన్ని బట్టియైనా జాగ్రత్తపడి, ఇటువంటి దౌర్భాగ్యపు కార్యాలు తన్ను అంగీకరించిన వారు చేయకుండేట్లు బుద్ధి కలుగుటకే ఆ మాటలు వ్రాయబడ్డాయి. ఆనాడు ఆ మాట ఆయన పలుకుటలోగల పరమార్థం అదే!

లోకమనుకునేట్లు మిషనరీలంటే విదేశీ, స్వదేశీయుల దగ్గర దండుకొని తమ పబ్బం గడుపుకొనే ముష్టోళ్లుకారన్నది ఎప్పటికి నిరూపణయ్యేనో ఎదురు చూడాల్సిందేనా? అన్నది ఎందరో క్రైస్తవుల మనోవేధన! ఆ వేధన తీరేదెన్నడో? దేవునికే ఎరుక! మిషనరీలంటే ఇలా అర్థం మారిపోవుట కడుశోచనీయం!



## బ్రదర్ సుబ్బారావు ఇకపై సేవలోనే..!

చానాళ్లనుంచి సేవ చేయాలన్న కోరిక క్రీస్తునందు సహో. సుబ్బారావుగారికుంది. ఇన్నాళ్లకు ఆ కోరిక తీరింది. మాకెంతో సహకారంగా ఉంటారు వారు. సేవలో మరింత ముందుకెళ్లాలని కోరుతూ... బావ అని నేను పిలిచే సుబ్బారావుగార్కి హృదయ పూర్వక అభినందనలు తెలుపుతున్నా.. -బ్రదర్ కనకరాజు.

## డా. దిలీప్ కుమార్ గార్కి

(23-12-2011)



పుట్టినరోజు శుభాకాంక్షలు

- కుటుంబీకులు మరియు లత హాస్పటల్ స్టాఫ్,
జి. సిగడాం మండలం, శ్రీకాకుళం

దేవుడు తనవారిని క్రమక్రమంగా, శాంతి సమాధానాలతో, తన వాక్యానుసారం 'లోకంలో' జీవింపజేస్తారు. ముదిమి వచ్చువరకు ఎత్తుకుంటారు. అందుకు ఆయన తన అరచేతులమీద చెక్కుకుంటారని బైబిలు చెబుతుంది. తద్వారా మనల్ని ఎత్తుకుని 'పరలోకానికి' చేర్చుకుంటారు."సాతాను తన వారిని 'లోకంలో' పైకెత్తి క్రింద పాతాళానికి పడేస్తాడు" బహు జాగ్రత్త సుమా!. -వైకెయార్.

**చందాదారులకు మాత్రమే 'క్రైస్తవనాడు' సక్రమంగా అందుతుందని గమనించండి.**

# తెలుసుకుందాం!

**★ జ్ఞానుల పెదవులు తెలివిని వెదజల్లును**



❖ కాఫీ మొక్క నాటిన నాటినుండి ఐదేళ్లకి కాపుకొస్తుంది.

❖ ఒకటి నుంచి వంద దాకా అంకెల్ని కూడితే 5050 అవుతుంది.

❖ స్విట్జర్లాండ్ జాతీయజెండా చతుర స్రాకారంలో ఉంటుంది.

❖ జిరాఫీలకు స్వరపేటికలు ఉండవు.

❖ అమెరికా అధ్యక్షుల్లో సగంమంది ఐరిష్ సంతతి వారే.

❖ దోమలు, తేనెటీగలు చేసే శబ్దం అవి రెక్కలను వేగంగా కదిలిస్తూ ఉండటం వల్ల వస్తుంది.

❖ సముద్రంలోని అతి పెద్ద అలలను స్ప్రింగ్‌టైడ్స్ అంటారు. అలాగే అతి చిన్నవాటిని నీప్‌టైడ్స్ అంటారు.



❖ బైబిల్‌లో పిల్లి తప్ప మిగతా పెంపుడు జంతువులన్నీ ఉన్నాయి.

❖ తల తిప్పకుండానే పక్కకు చూడగలిగేవి రెండే జంతువులు కుందేలు, చిలుక.

❖ నత్తలు మూడేళ్లపాటు నిద్రపోగలవు.





❖ ఇప్పుడు మనం చూస్తున్న ప్రపంచ పటాన్ని తయారు చేసింది బాబిలోనియన్స్. క్రీ.పూ 2300 సంవత్సరాల నాటికే వారు ఈ మ్యాప్‌ను తయారు చేసారు.


❖ ఎగుడుదిగుడు ముక్కుతో పుట్టేవారిలో నాయకత్వలక్షణాలు ఎక్కువగా ఉంటాయని పురాతన రోమన్లు భావించేవారు.

❖ పెన్సిల్ మెదట్లో గ్రాఫైట్ స్టిక్‌గా మాత్రమే ఉండేది. తరువాత దాన్ని తేలికైన చెక్కలో అమర్చడంతో ప్రస్తుత రూపాన్ని సంతరించుకుంది.

❖ ఒకే ఒక రైల్వేస్టేషన్ ఉన్న దేశం సింగపూర్.



❖ గాలిలో ఎగరలేని, నీటిలో ఈదగలిగే ఒకే ఒక్క పక్షి పెంగ్విన్.





❖ అగ్గిపుల్లని కనిపెట్టక ముందే లైటర్‌ని కనిపెట్టారు. అప్పట్లో దాన్ని 'వండర్ లైట్' అని పిలిచేవారు.



❖ నీలి తిమింగలం చేసే శబ్దం నీటిలో 530 మైళ్ల దూరం ప్రయాణిస్తుంది.

❖ మెదడు కణాల జీవితకాలం ఎంత ఎక్కువంటే... అవి మనిషి జీవితకాలమంతా బతికే ఉంటాయి.



❖ ఇరవై నాలుగు కేరట్ల బంగారంలో కూడా కొద్దిపాటి రాగి ఉంటుంది. శుద్ధమైన బంగారం మృదువుగా మైనంలా ఉంటుంది.

❖ జలగలకు శరీరంలో ప్రతి భాగానికి ఒకటి చొప్పున 32 మెదళ్లు ఉంటాయి. మళ్లీ వీటన్నిటినీ అనుసంధానించే ప్రధాన మెదడు ఇంకొకటి ఉంటుంది.



## క్రైస్ట్ సాల్వేషన్ సంఘ వ్యవస్థాపకులు, సీనియర్ పాస్టర్ బి.జె.వి. ప్రసాద్ (లేటు) గారి కుమారుడు రెవ. డా. డేవిడ్ కిరణ్ కుమార్ గార్కి 'క్రైస్తవనాడు' కృతజ్ఞతలు!

విశాఖ జిల్లా అడ్డురోడ్డు దరి క్రైస్ట్ సాల్వేషన్ చర్చిలో సీనియర్ పాస్టర్ బి.జె.వి. ప్రసాద్ (లేటు) గారి రెండో జ్ఞాపకార్థ కూటమిలో రెవ. డా. డేవిడ్ కిరణ్ కుమార్ గారు ఓట్ ఆఫ్ థ్యాంక్స్ చెప్పారు. 'క్రైస్తవనాడు'ను గురించి ఆహూతులకు చెబుతూ మంచి సాక్ష్యాన్నిచ్చారు. దాన్ని బట్టి దేవునికి స్తోత్రము చెల్లిస్తూ వారికి, వారి కుటుంబానికి మా కృతజ్ఞతలు చెబుతున్నాం.

*-'క్రైస్తవనాడు' కుటుంబం.*

# లంచము



బ్రదర్ ఎస్.ఆర్. తిరుగుళ్ల
చీపురుపల్లి

లంచము స్వీకరించు వారికి తప్పుడు(అబద్ధ) సాక్ష్యము పలుకుట అగత్యమగును. లంచగొండులు కాని వారికి మాత్రము గద్దించుటకు, బుద్ధిచెప్పుటకు సాధ్యమగును. తనది కాని వస్తువును అన్యాయముగా గైకొనునదియే లంచము. దీనిని గూర్చి పరిశుద్ధ గ్రంథమందు లిఖించబడిన కొన్నివచనములు:

1.న్యాయ విధులను చెరుపుటకై దుష్టుడు ఒడిలోనుండి లంచము పుచ్చుకొనును.(సామెతలు17:23).

2.లంచము తీసికొనకూడదు, లంచము దృష్టిగల వానికి గ్రుడ్డితనము కలుగజేసి, నీతిమంతుల మాటలకు అపార్థము చేయించును.(నిర్గమా23:8).

3.భక్తిహీనుల కుటుంబము నిస్సంతువగును. లంచగొండుల గుడారములను అగ్ని కాల్చివేయును.(యోబు15:34)

4.పాపులతో నా ప్రాణమును చేర్చకుము, నరహంతకులతో నా జీవమును చేర్చకుము. వారి చేతిలో దుష్కార్యములు కలవు, వారి కుడి చెయ్యి లంచములతో నిండియున్నది.(కీర్తనలు26:9,10).

5.నీతిని అనుసరించి నడుచుచు యదార్థముగా మాటలాడుచు నిర్బంధన వలన వచ్చు లాభమును ఉపేక్షించుచు, లంచము పుచ్చుకొనకుండ తన చేతులను మలుపుకొని హత్యయను మాట వినకుండా చెవులు మూసికొని చెడుతనము చూడకుండా కన్నులు మూసికొనువాడు ఉన్నత స్థలమున నివసించును.(యెషయా33:15).

6."దోష నివృత్తికి రూకలు పుచ్చుకొని నీతిమంతులను బాధపెట్టుచు, గుమ్మమునకు వచ్చు బీదవారిని అన్యాయము చేయుటవలన మీ అపరాధములు విస్తారములైనవనియు, మీ పాపములు ఘోరమైనవనియు......(ఆమోసు5:11).

7. సైనికులును- మేమేమి చేయవలెనని అతని(బాప్తిస్మమిచ్చు యోహానును) నడిగిరి. అందుకు అతడు- ఎవరిని బాధపెట్టకయు, ఎవని మీదను అపనింద వేయకయు, మీ జీతములతో తృప్తి పొంది యుండుడని వారితో చెప్పెను.(లూకా3:14).

నమ్మాలి మీరు..!

## అవసరం తీరిన తర్వాత?

వీరికి అవసరమైతే ఎదుటి వారు ఫోన్‌చేస్తే దాన్ని కట్‌చేసి మరీ ఫోన్ చేస్తారు. వారి డబ్బు ఖర్చు అగుట వీరికేదో ఇష్టంలేనట్లు! లేక అంతప్రేమగల వారమని చెప్పుకొనేందుకో!! అదే అవసరం తీరిన తర్వాత? వారికి ఏమైనా ఇవ్వాల్సి వస్తుందేమోనన్న పిసినిగొట్టు దురాలోచనతో వారి ఫోనే లిఫ్ట్‌చేయరు. ఈకోవలో క్రైస్తవులుండరాదు. ఎందుకంటే క్రైస్తవుల జీవన విధానం ఎందరికో ఆదర్శప్రాయంగా ఉండాలి. ఆచరణీయంగానూ ఉండాలి. ఎదుటివారు మనకోసం చేసిన ఏ పనికైనా, మేలుకైనా తగురీతిన స్పందించి మనమివ్వాల్సింది వెంటనే ఇచ్చేయ్యాలి. అందుక్కారణం? దేవుని వాక్యంగా మనచే నిత్యం చదువబడుతున్న బైబిల్లోగల మాటలే. **'తగిన సొమ్ము నీయొద్దనుండగా పోయిరా రేపు ఇస్తాను'** అనవద్దని బైబిలు ఖండితంగా చెబుతుంది. అలాగే **'తగిన దానికంటే 'తక్కువ' ఇచ్చి 'లేమికి' వచ్చువారు గలరు'** అంటూ హెచ్చరిస్తుంది. కాబట్టి ఎవరికైనా ఇవాల్సింది అది ధనమైనా మరేదైనా మన దగ్గర ఉన్నప్పుడు దాన్ని వారికి వెంటనే ఇచ్చేయాలి. ఆ ఇచ్చేది 'తగిన' విధంగా ఉందో, లేదో సరిచూచుకోవాలి. లేకుంటే సరిచేసుకోవాలి.

ఆచరించాలి మరి..!

***లోకోక్తి :*** **ప్రేమానురాగాలు పలచబడితే చిన్న పొరపాట్లే పెద్ద తప్పులుగా కనిపిస్తాయి**

**◆కుల, మత, విశ్వాసాలు మనల్ని క్రమశిక్షణలో ఉంచడానికే గానీ, కుమ్ములాటకికాదన్నది అందరూ చెప్పేదే. బైబిలైతే మనది దేవుని కుటుంబమంటుంది.**

**◆ ఆశించి చేసే దానం... అడుక్కోవటం కన్నా హీనం.**

***లోకోక్తులు:***

## బాప్తిస్మము విలువను గ్రహింపలేనివారు!

సంఘాలు మారినప్పుడు, డబ్బులిచ్చే దొరలు, మిషనరీలు మారినప్పుడు, యెరూషలేము యాత్రకు వెళ్లినప్పుడు, వివాహ సందర్భాల్లోను, డబ్బుల కోసము, ఇతరేతర అవసరాల కొరకో బాప్తిస్మాలు తీసుకున్నవారు ఎక్కువైపోతున్నారు. అన్నిసార్లు బాప్తిస్మం తీసుకొనుట లేఖన వ్యతిరేకం. అది దేవునిలో భ్రష్టత్వం. ఈ విషయాలు ఇప్పుడు క్రైస్తవుల్లో చర్చలకు దారితీస్తున్నాయి. సత్యమేంటోనన్న వివరణ త్వరలో... చదవండి! చదివించండి!! భ్రష్టులతో శుభమని చెప్పకండి!!! *- వైకెయార్*



ఆర్. ఈశ్వరరావు (హెచ్.ఎం.), రాములమ్మ

07-11-2011
మా తలిదండ్రులకు
పెండ్లిరోజు శుభాకాంక్షలు
- కుమార్తెలు, కుమారుడు మరియు స్నేహితులు






'క్రైస్తవనాడు' ఉప కార్యాలయాలు :

★ సమాధానమును, పరస్పర క్షేమాభివృద్ధిని కలుగజేయు వాటినే ఆసక్తితో అనుసరింతము

| హైద్రాబాద్ | తూర్పు గోదావరి | శ్రీకాకుళం | మెదక్ |
|---|---|---|---|
| ఎమ్.ఐ.జి. 4773, ఫేజ్-2 బిహెచ్ఇఎల్, విద్యుత్ నగర్, రామచంద్రాపురం, హైద్రాబాద్ - 32. సీనియర్ పాస్టర్ నోబుల్ నిర్మల్ కుమార్ | 7-5-1/3. బలుసుల పేట, అల్లూరి పార్కు ఎదురుగా, సామర్లకోట-533 440 బ్రదర్ ఎస్. సత్తిబాబు 9290502192 | చిలకపాలెం జంక్షన్ , రాజాంరోడ్డు, ఎచ్చెర్ల మండలం, శ్రీకాకుళం జిల్లా. బ్రదర్ నిత్యానందం 9397962133, బ్రదర్ ఆనందరావు 9959487500 | 2-1-49, బొంబే టాకీస్ ఎదురుగా, సదాశివపేట, మెదక్ జిల్లా. బ్రదర్ ప్రేమ్ కుమార్ 9490522333, పాస్టర్ డేవిడ్ 9704953008 |

మరిన్ని వివరములకు సంప్రదించండి

ప్రధాన కార్యాలయము : 208, రమ్య రెసిడెన్సీ, అంబేద్కర్ నగర్, ఆరిలోవ, విశాఖ - 530 040. ఫోన్స్ : 0891-2500976, 9490266640, 9346960601

**సిలువ రూపాన చెక్క, ముళ్ల కిరీటంలా చక్రం, దానికో చున్నీలా కన్పడే వస్త్రం అందంగా కన్పడొచ్చు, కన్పడినంత మాత్రాన అవి క్రీస్తుకు సాదృశ్యం కాదు. సారూప్యాలు అసలేకావు. యేసుని స్ఫురణకు తెచ్చే మానవరూపం ఆ సిలువనే చెక్కపై లేకుంటే దానికి విలువేంటన్నది విశ్వాసుల మాట. అలా బోధించువారికి అది తెలిసేదెన్నడో? -వైకెయార్**

ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!

## ముత్యాల సరాలు — క్షమాబుద్ధి

ఒక జమిందారుకి ఒక మనిషి 3 కోట్ల 60 లక్షల రూపాయలు బాకీ పడ్డాడు. ఇంత పెద్ద బాకీని అతను తీర్చడం అసాధ్యం. ఇది తీరాలంటే, దీనిని రద్దు చెయ్యవలసినదేగాని, తీర్చడం జరగదు. ఋణస్థుడు తనని క్షమించమని కోరడము వలన అతనికి బాకీ రద్దు చేసాడు. క్షమించబడిన ఈ వ్యక్తి తనకు 4 లక్షలు మాత్రమే బాకీ ఉన్నవాడి వద్దకు వెళ్లాడు. అతను ఆ బాకీ తీర్చలేనని ఒప్పుకున్నాడు కానీ, క్షమించబడిన ఈ వ్యక్తి తనకు బాకీ ఉన్న వాడిని క్షమించకుండా జైలుకు అప్పగించాడు. అప్పుడు జమిందారు క్షమించబడిన వ్యక్తిని పిలిపించి, "నీవు నన్ను వేడుకొంటివి గనుక... క్షమించితిని... నీవును కరుణింపవలసి యుండెను కదా" అని అన్నాడు. తనకు అచ్చియున్న దంతయు చెల్లించు వరకు బాధపరచువారికి వానినప్పగించాడు.

నీతి : మనం ఇతరుల పాపాలను క్షమిస్తేనే దేవుడు మన పాపాలను క్షమిస్తాడు.

ఇది బైబిలులో భాగమైన కొత్త నిబంధనలో సంకలనము చేయబడిన మత్తయి అనే యేసు శిష్యుడు వ్రాసిన పుస్తకంలో 23వ అధ్యాయంలో ఉటంకించబడింది. ఇది యేసు చెప్పిన ఉదంతం. ఇంకా చాలా వివరాలు ఉన్నాయి. యేసుక్రీస్తు జీవిత చరిత్ర కూడా ఉంది. చదవాలనుకొంటే మాకు వ్రాయండి. ఉచితంగా పపింస్తాం. చదివి మంచిని జీర్ణించుకోండి. క్షమాబుద్ధి పెంచుకోండి.

**నిరీక్షణ**

— ఇదీ అడ్రసు —
పోస్ట్‌బాక్స్ నెం.608, సీతమ్మధార,
విశాఖపట్నం-13.

ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!

# హృదయాంజలి



**సహోదరి వివేకవతి. జో**
విజయనగరం

స్తుతి స్తోత్రముల మీద ఆసీనుడవు నీవు
నీరధములె సహస్రములు సహస్రసహస్రములు
హంసతూలికా తల్పములెందుకు ప్రభూనీకు?
వెయ్యికొండలమీద పశువులన్నియునీవే
నీవు ఊపిరి విడువగ ఆకాశములకే
సౌందర్యమిత్తువు
ఎక్కడ కొలువ తీరమని నిన్నడగాలి ప్రభూ?
అడవిలోన వన వృక్షములన్నియు
నీకే వందనమనగా
పూలపల్లకీ లెందుకు ప్రభూ!నీకు?
ఏ పరిమళగంధ వర్గములతో
ధూపమేయగలను ప్రభూనీకు?

నదులన్నియు నీకే చప్పట్లు చరచగా
ఏ తీర్థముదెచ్చి నిన్ను తృప్తిపరచగలను
ప్రభూ నిన్ను?
నీతేజమే చీకటిని పారద్రోలగ
ఏ దీపపు కాంతి నిను చేరగలదు ప్రభూ?
అందుకే నేమో నన్ను నీదరి జేర
విరిగినలిగిన హృదయమిమ్మని
వాంఛించావా ప్రభూ!
విరిగినలిగిన హృదయమును
నీవు అలక్ష్యము చేయవు
గొప్పదేవా! చేకొనుమిదె నా హృదయాంజలి.

## 'క్రైస్తవనాడు' వివరణపై.. రక్షణ టివి స్పందన! ఉచిత సలహాలు!!

15-10-11న శనివారం రక్షణ టివి లైవ్‌షో 'అసలైన ప్రశ్న- సిసలైన జవాబు' ప్రసారం చివర్లో 'క్రైస్తవనాడు' పేరు చెప్పకుండానే ఓ పత్రిక మమ్మల్ని విమర్శించిందంటూ చెబుతూ కొన్ని ఉచిత సలహాలిచ్చారు రక్షణ టివి డైరెక్టర్ జక్కుల బెన్‌హర్, మరియు జవాబులిచ్చేందుకు వచ్చిన విజయ భూషణం(హైద్రాబాద్) గారు. 'క్రైస్తవనాడు' అలా చేయుటకు కారణం పేరుతెచ్చుకొనేందుకు, సర్క్యులేషన్ పెంచుకొనేందుకు అన్న చందాన మాట్లాడారు. 'అల్లెలూయా అంటే?!' అన్న దానిపై 'క్రైస్తవనాడు' పేపర్లో వివరణ ఇచ్చాం. వాక్యాన్ని విడమర్చి చెప్పాం. వారు చెప్పలేక పోవుట, తప్పుడు జవాబులిచ్చుటను ఖండించాం. బోధలో తప్పుంటే విశ్వాసుల్లో అనేకులు మార్గం తొలగిపోతారు. 'గుడ్డివాడు గుడ్డివాడికి త్రోవ చూపితే వారు గుంటలో పడుదురని' బైబిలు చెబుతుంది. కాబట్టే తప్పుడు బోధలను, అట్టి బోధకులను 'క్రైస్తవనాడు' ఉపేక్షించదు. మా పోరాటం వాక్యంకోసం. ధన సంపాదనకు, పేరు ప్రఖ్యాతులకై వెంపర్లాడుట మాకు తెలియదు. అందుకోసం ప్రతి జిల్లాకు తిరుగుతూ ప్రముఖులు, కాపర్లు, డబ్బున్న విశ్వాసులను పిలుచుకొంటూ హోటళ్లలో మీటింగులు పెట్టుట మాకు తెలియని విద్య. ప్రమోషన్ కోసం అట్టి ఛీప్ ట్రిక్కులు మేమెరుగం. రకరకాల స్కీములు పెట్టి ఇవ్వగలిగినంత ఇవ్వండని అడిగే దుస్థితి లేనివారం. టూర్లు తీసుకెళ్తామని దండుకొనే స్కీములూ మాకు తెలియవు. దేవుని ప్రకటించుట, బైబిల్లోగల అనేక వాక్య మర్మాలను అందరికీ అర్థమయ్యే రీతిన సుళువుగా వివరించుటే మాకు తెలుసు. సంవత్సర చందాలను మాత్రమే అడుగుతాం. అడ్డగోలు స్కీములతో అడుక్కోవడం మాకసలే తెలియదు.

వాక్యానుసార వివరణలో మీకేమైనా అధికంగా తెలిస్తే మాకు తెలియజేయండి. ఉచితంగా ప్రచురిస్తాం. అందుక్కారణం 'దేవుని వాక్యం' మరింతగా అందరూ ఎరగాలన్న మా ఆసక్తే. ఆ ఆసక్తే మమ్మల్నిలా నడుపుతోంది. అందుకు తండ్రియైన దేవుడే మాకు సహాయకులు. కుమారుడైన యేసుక్రీస్తే మమ్మల్ని నడిపిస్తారు.

ఒకని హెచ్చించు వాడు, ఒకని తగ్గించువాడు దేవుడేనన్న లేఖనమే మాకో ఆదరణ. 'క్రైస్తవనాడు' పేపర్లో మొదటి పేజీ నుంచి చివరిపేజీ వరకు సువార్త, లేఖన మర్మ వివరణలుండగా అవేవీ వారికి కన్పడకపోవుటకు కారణమేంటో వారే చెప్పాలి. వారు ఉచిత సలహాలిచ్చేందుకు కారణమయ్యే 'అల్లెలూయ అంటే?!' అన్న వివరణలోనూ వారు జవాబు చెప్పలేని, వారెరుగని సంగతులను వివరించాం. అవీ వారి కంటికి కన్పడలేదు. టివిలో వారే ఓ మాటన్నారు.. ఎవరైనా ఎదైనా విషయం లేఖనానుసారంగా చెబితే పాటించాలన్నారు. ఇంత వరకూ బోధించేసాం. ఇప్పుడు బోధమారిస్తే చులకనైపోతాం అన్న విధంగా ఉండకండి. మనకు తెలియనిది వేరొకరు చెబితే మనం మారాలని చెప్పారు. కానీ 'క్రైస్తవనాడు' వివరణను వారే ఒప్పుకోలేకపోయారు. వారి మాటలకు వారే విలువివ్వలేదని ఆ ప్రోగ్రాంని చూచిన ఎందరో మాకు తెలిపారు. వాక్యాసక్తులైన పాఠకులెందరో వాక్య మర్మాలను సుళువుగా విశదీకరిస్తున్న విధానాన్ని బట్టి 'క్రైస్తవనాడు' పేపరును ప్రేమిస్తున్నారు.. పాఠకులై ప్రోత్సహిస్తున్నారు. అందుకు 'దేవునికి స్తోత్రము'.

దేవుడిచ్చు అభివృద్ధి లోకంలో క్రమక్రమంగా పెరుగుతూ ఉంటుంది. అదే సాతానైతే ఒకేసారి లేక త్వరగా హెచ్చించి పడద్రోస్తాడు. ఎందరో సేవకులిలా పడి'పోయిన' వారే! దేవుని చిత్తమెరిగి వివరించుటెలాగో మేం బాగుగా ఎరిగినవారం. అందుకు దేవుడు మాకిచ్చిన జ్ఞానం చొప్పున నేను, నా బిడ్డలు వ్రాస్తున్న దైవనిగూఢాంశాలే బహు బలమైన సాక్ష్యాలన్నవి మేమీరోజు ప్రత్యేకించి చెప్పనక్కర్లేదు. దుర్బోధకులను ఢీకొనే సత్తాగల దేవుని జ్ఞానం గలవారము. ఆ విషయం ఇప్పటికే అనేక బైబిల్ వివరణలతో నిరూపించాం. -వైకెయార్

**ఎవరైనా విమర్శలకు స్పందించాలి. తగు వివరణ ఇవ్వాలి. అంతకుముందే దేవుని ఘనపరుస్తూ వ్రాస్తున్న వాటిని గురించి తప్పక గమనించాలి. మంచిని మెచ్చాలి. సద్విమర్శలను స్వీకరించాలి. విమర్శలకు తగు జవాబివ్వాలి. అనేకులకు మాదిరిగా ఉండాలి. చెప్పిన జవాబుపై మరో ప్రశ్న ఉత్పన్నం కారాదు. అప్పుడే సక్రమమైన జవాబు ఇచ్చినట్లు. ఇది బోధకులు తప్పక గమనించాలి. ఆచరణలో చూపాలి.**

నీవు చెప్పే దేవుని బోధ ఫలించాలంటే... నీ బ్రతుకు అందుకు సాక్ష్యమివ్వాలే గాని భిన్నంగా ఉండరాదు. బోధ ఒకలా, బ్రతుకులో బాధ ఒకలా ఉన్నవారు చెప్పే ఏ బోధా లోకాన ఫలించదు. ఎవర్నీ పరలోకానికి చేర్చదు. వారూ చేరరు. ఇది బైబిలు చెప్పే నిజం. - వైకెయార్

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

CHRISTAVANAADU
Telugu Fortnightly
RNI APTEL /2006/17980
(REGISTRAR OF NEWS PAPERS FOR INDIA)

Head Office : Flat No. 208, Ramya Residency
Ambedkar Nagar, Arilova, Visakhapatnam-530 040
Andhra Pradesh, India. 0891-2500976, 9490266640.

Branches : **Medak** (Sadasivpet) & **Hyderabad** (BHEL)
**SKLM** (Chilakapalem Jn.), **East Godavari** (Samalkot Jn.)
e-mail : christavanaadu1@yahoo.co.in / y_kanakaraju1@yahoo.co.in




**★ ఈ దేవుడు సదాకాలము మనకు దేవుడైయున్నాడు మరణ పర్యంతము ఆయన మనలను నడిపించును.**

**★ ఆయన నా దేవుడు ఆయనను వర్ణించెదను**

*(మొదటిపేజీ తరువాయి...)*

పుట్టుకొచ్చినా వారినీ నమ్మి పూజిస్తుంటారు. సృష్టిని పుట్టించిన దేవునిగా బైబిలు బయల్పరచిన యేసుని కొలిచేందుకు మాత్రం తటపటాయిస్తుంటారు. ప్రపంచంలో ఎవ్వరికీలేని ఆధిక్యత కేవలం యేసుక్రీస్తు వారికి మాత్రమే ఉందని అట్టి వారు గుర్తించుట అవశ్యం. అదేదనగా ఆయనలోనే మన బ్రతుకు గడుస్తుంది, నడుస్తుంది. ఆయన 'శకం'లోనే మన జీవన ప్రయాణం సాగుతుంది. ఆయన 'శకపురుషుడు'. ఇప్పటి వరకు లోకంలో ఎందరో కీర్తి గడించినా వారందరిని తోసిరాజని యేసుక్రీస్తునే లోకం యావత్తూ శకపురుషునిగా గుర్తించింది. ఆయన పేరునున్న సంవత్సరాల లెక్కలే మనల్ని ప్రతిదినం నడుపుతున్నాయి. నేటికి 2011 సంవత్సరాలని మనం నిత్యం వ్రాస్తున్న తేది, నెల, సంవత్సర అంకెలే మనకి గుర్తుచేస్తున్నాయి. ఎవరు చేసిన వస్తువుకు వారి పేరే ఎలా పెడ్తారో..... అలాగే ఆయన చేసిన సృష్టి ఆయన పేరునే లెక్కించబడుట మామూలు విషయమే! కానీ ఆలోచించువారికి ఈ విషయం సంభ్రమాశ్చర్యాలకు గురి చేస్తుందనుట నిర్వివాదాంశం!! ఏమంటారు? ఓసారి ఆలోచించండి.

క్రైస్తవులు యేసు విషయంలో నమ్మకంగా ఉండేందుకు ప్రయత్నిస్తుంటారు. అలా ఉంటున్న మాకందరికి ఆయనే 'సంరక్షకుడు'. మమ్మల్ని అంతం వరకు స్థిరపరచే 'సంరక్షకుడు' ప్రభువైన యేసుక్రీస్తే. అందుమాకెట్టి సందేహమైనా, ప్రశ్న అయినా లేదు. ఎందుకంటే మాకు బైబిల్లో గల వాక్యాలే అందుకు ఆధారంగా కన్పడుతూ నడిపిస్తాయి. వాటి ద్వారా ప్రభువే మమ్మల్ని స్థిరపరుస్తారన్న బైబిల్లోగల ఓ వాక్యాన్ని చదవండి.... దేవుని యెరిగి బలపడండి.

**★ ప్రభువైన యేసుక్రీస్తు దినమందు మీరు నిరపరాధులై యుండునట్లు అంతమువరకు ఆయన మిమ్మను స్థిరపరుచును.**

ఇంతగా అభయమిస్తూ మమ్మల్ని బలపరుస్తున్న **<u>'దేవునికి స్తోత్రం'</u>**.

# రాష్ట్ర అభివృద్ధికై సి.యం. హామి



పన్నెండవ పంచవర్ష ప్రణాళిక అంతానికి రాష్ట్రం పదిశాతం అభివృద్ధి సాధించగలదన్న ఆత్మ విశ్వాసాన్ని ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగం మరింత అభివృద్ధి సాధిస్తుందని 12వ పంచవర్ష ప్రణాళికపై జరిగిన జాతీయాభివృద్ధి మండలి సమావేశంలో ప్రతిపాదించిన పత్రంలో పేర్కొన్నారు.

రచ్చబండతో ప్రజల్లోకి దూసుకెళ్తున్నారని స్వపక్షంలో ముఖ్యమంత్రినిగూర్చి సంతోషం.

కాంగ్రెస్‌లోనే ఉంటాం : జగన్ వెంటున్న కొందరు ఎమ్మెల్యేలు

# పోస్టుల భర్తీ



గ్రామ రెవెన్యూ అధికారులు (వీఆర్‌వోలు), గ్రామ రెవెన్యూ సహాయకుల (వీఆర్‌ఏల) పోస్టుల భర్తీ ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేయాలని మంత్రి రఘువీరా అధికారులకు సూచించారు.

ప్రస్తుతం మన మొత్తం విద్యుదుత్పాదనలో అణుకేంద్రాల నుంచి వస్తున్నది 4.2 శాతం. దీన్ని రానున్న 25 ఏళ్లలో 9 శాతానికి పెంచాలన్న లక్ష్యంతో పథకాలు సిద్ధం చేశారు.

**<u>*లోకోక్తి:*</u> ❖ ప్రతిక్షణం మనం విద్యార్థులమే అనుకుంటే, పరిజ్ఞానం సంపూర్ణంగా మనచేతిలో ఉన్నట్లే.**




**క్రీస్తునందు బ్రదర్ ప్రేమ్‌కుమార్ శివలక్ష్మి దంపతులకు**

# 6వ పెండ్లిరోజు శుభాకాంక్షలు

**సదాశివ్‌పేట్, సంగారెడ్డి ప్రాంత కాపర్లు, స్నేహితులు, బంధువులు & తలిదండ్రులు బ్రదర్ వై. కనక రాజు మంగమ్మ దంపతులు, బ్రదర్స్ వై. ఎల్. రవిరాజు, వై. ధనరాజు మరియు 'క్రైస్తవనాడు'లోనున్న దేవుని జతపనివారు**

**<u>*లోకోక్తి:*</u> ❖ ఆత్మ విశ్వాసంతో కృషి చేస్తే అందుకోని శిఖరాలుండవు. - అబ్రహాం లింకన్**

# నవంబర్...నాడు!

History... 'NOVEMBER'!

**5 నవంబర్** ❖ క్రీ.శ. 1870లో స్వాతంత్ర్య సమరయోధుడు, 'స్వరాజ్' పార్టీ స్థాపకుల్లో ఒకరైన... దేశబంధు చిత్త రంజన్ దాస్ కోల్‌కతాలో జన్మించారు.

**6 నవంబర్** ❖ క్రీ.శ. 1941లో నౌఖాలీ ఊచకోత జరిగిన ప్రాంతాల్లో గాంధీజీ పర్యటించారు.

**7 నవంబర్** ❖ క్రీ.శ. 1858లో 'లాల్-బాల్-పాల్' త్రయంలో ఒకరైన బిపిన్ చంద్రపాల్ జననం.

❖ క్రీ.శ. 1867లో ప్రతిష్టాత్మక నోబెల్ బహుమతిని రెండుసార్లు (భౌతిక శాస్త్రంలో, రసాయన శాస్త్రంలో) పొదిన మేడం క్యూరీ పోలండ్‌లో జన్మించారు.

**8 నవంబర్** ❖ క్రీ.శ. 1893లో ప్రముఖ వాయులీన విద్వాంసుడు ద్వారం వెంకటస్వామినాయుడు బెంగుళూరులో జన్మించారు.

❖ క్రీ.శ. 1939లో జర్మన్ నియంత హిట్లర్‌పై హత్యాయత్నం విఫలం. 1939 జనవరి నుంచి 1944 దాకా హిట్లర్‌పై మొత్తం పదిహేడు హత్యాయత్నాలు జరిగాయి.

**9 నవంబర్** ❖ క్రీ.శ. 1937లో జపాన్ సైన్యం (చైనాలోని) షాంఘైను ఆక్రమించుకుంది.

❖ క్రీ.శ. 2000లో ఉత్తరాంచల్ రాష్ట్రం ఏర్పడింది.

**11 నవంబర్** ❖ క్రీ.శ. 1942లో రెండో ప్రపంచ యుద్ధంలో ఫ్రాన్సును జర్మనీ ఆక్రమించుకున్న రోజు.

# డిసెంబర్...నాడు!

History... 'DECEMBER'!

**4 డిసెంబర్** ❖ క్రీ.శ.1131లో గణిత, ఖగోళ శాస్త్రవేత్త, మహాకవి ఉమర్ ఖయ్యామ్ మరణం. అరబిక్‌లో ఆయన రచించిన నాలుగుపాదాల రుబాయిలు ప్రపంచ ప్రసిద్ధి పొందాయి. వాటిని దువ్వూరి రామిరెడ్డి తెలుగులో 'పానశాల'గా అనువదించారు.

**6 నవంబర్** క్రీ.శ.1768లో విజ్ఞాన సర్వస్వం 'బ్రిటానికా ఎన్‌సైక్లోపీడియా' మొదటి ఎడిషన్ స్కాట్‌లాండులో ప్రచురితమైంది.

క్రీ.శ. 1936లో మహానటి సావిత్రి గుంటూరుజిల్లా చిర్రావూరులో జన్మించారు.

**7 నవంబర్** క్రీ.శ. 1946లో రెండుపక్కలా ఆలివ్ ఆకులు ఉన్న ప్రపంచపటం ఐ.రా.స చిహ్నంగా సభ్యుల ఆమోదం పొందింది.

**9 నవంబర్** క్రీ.శ. 1878లో తొలి భారతరత్న పురస్కార గ్రహీత చక్రవర్తుల రాజగోపాలచారి (రాజాజీ) తమిళనాడులో జన్మించారు. స్వతంత్ర భారత దేశానికి అఖరి గవర్నర్ జనరల్ కూడా ఆయనే.

**10 నవంబర్** క్రీ.శ.1868లో చరిత్రలో తొలి ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు. లండన్ పార్లమెంటు భవనం బయట దాన్ని ఏర్పాటు చేశారు.

## తెల్లారిందా... ఇక రాత్రివరకు
# ఒకటే ఆరాటం.. బతుకు పోరాటం!

❑ లోకమహిమే ప్రొద్దున్న లేచిన దగ్గర్నుంచి రాత్రి పడుకొనేవరకు నిన్ను నడుపుతుందా?

❑ నీవు చేయాలనుకున్నవి చేయకుండా లోక మహిమే దాని ఇష్టమొచ్చినట్లు లోకసంబంధ పనుల వెంట నిన్ను పరుగులెత్తిస్తుందా?

❑ అయితే జాగ్రత్తపడు! లేకుంటే అవిశ్రాంత జీవితంతో ఈ లోకాన తలమునకలై 'పోతావు'!

ప్రతి దినాన్ని దేవుడు నిర్ణయించినట్లు నీ జీవితంలో గడపాలి. అపుడే యేసు ఇచ్చు సమాధానమంటే ఎలా ఉంటుందో నీకే తెలుస్తుంది. ఆ సమాధానంతో కూడిన జీవితమే మరనేకులను యేసునొద్దకు నడిపిస్తుంది. క్రైస్తవ జీవితమంటే ఇదే కదా! -బ్రదర్ వైకెయార్

బైబిలును మరింత నేర్చుకోవాలన్న ఆసక్తిగల వారికి మాత్రమే!

# బైబిలుపై ప్రతి ప్రశ్నకు, సందేహానికి జవాబు!

ఇకపై ప్రతివారం!!

ఈ గొప్ప అవకాశాన్ని విడువకండి! సద్వినియోగం చేసుకోండి!!

*మీరు విశాఖవాసులైతే?* మీకో మహత్తర అవకాశం. '*ప్రతి ఆదివారం*' సాయంత్రం **5** నుంచి **9** గంటల వరకు మీ ప్రశ్నలకు, సందేహాలకు తగు సమాధానాలిస్తారు.

*దూరప్రాంతీయులైతే?* మీరు విశాఖ వస్తే ఫోన్ చేయండి. 'క్రైస్తవనాడు' ఎడిటర్ బ్రదర్ వై.కనకరాజును కలిసి తగు జవాబులు పొందొచ్చు. లేదా మీ ప్రాంతాలకు వచ్చినప్పుడు మిమ్మల్ని కలుస్తారు. ఈ అవకాశాన్ని ఆసక్తి గలవారందరూ వినియోగించుకోవచ్చు.

ప్రశ్నలు సందేహాలపై విశాఖ కార్యాలయానికి వ్రాయండి. 'క్రైస్తవనాడు'లో జవాబులు చదవండి

# దెయ్యాలున్నాయా? చూచారా!

క్రీ॥శ॥ మొదటి శతాబ్దం అనగా అపొస్తులులు (యేసు శిష్యుల) తర్వాతి కాలంలో ఎవరైనా, ఎక్కడైనా దెయ్యాలను చూచినట్లు చరిత్రలో దాఖలాలున్నాయా? కనీసం మీ తాతముత్తాతలు, తండ్రులైనా చూచారా? చూచామని చెప్పినవారి 'మాటలను' నమ్మి వారు మీతో దెయ్యాలు ఉన్నాయని చెప్పి ఉండొచ్చు. నిజం తెల్సుకోవడానికో చిన్న పరీక్ష వారికి పెట్టండి. మీరంటే మీ తండ్రులకు, తాత ముత్తాతలకు ఎంతో ప్రేమఉంటుంది. మీ శ్రేయస్సునే వారు ఎల్లప్పుడూ కోరుతారు. చావుని ఎట్టి పరిస్థితుల్లోనూ వారు కోరరు. కాబట్టి మీపై వారికున్న ప్రేమను బట్టి వారిని నిజం చెప్పమనండి. అప్పుడు వారు మీ కీడును కోరలేక ఎవరో చెప్పిన అబద్ధాన్ని వీడి, మీ పైనున్న ప్రేమతో నిజం చెబుతారు. తాము దెయ్యాలను చూడలేదని! వారూ వీరూ చెబితేనే విన్నామని. అంతెందుకు ఇప్పటి వరకు మీరెప్పుడైనా చూచారా? నిజం చెప్పండి? చూడలేదు కదూ? అవును, నేనూ చూడలేదు.

దెయ్యాలున్నాయని భ్రమపరచి దుర్బోధలు చేస్తూ అమాయకుల జీవితాలతో అనేకులు ఆడుకుంటున్నారు. ఆవిడ/అతను చనిపోయి మిమ్మల్ని ఆవహించారు. అంటూ కల్లబొల్లి కబుర్లు చెబుతారు. వెళ్లగొడతామంటూ దొంగ ప్రార్థనలు చేస్తారు. తమ పబ్బం గడుపుకుంటుంటారు. ఇది ముమ్మాటికి బైబిలుకు వ్యతిరేకం.

చనిపోయిన 'వారు' ఒక్క క్షణములోనే పాతాళమునకు దిగిపోతారంటుంది బైబిలు. పాతాళమునకు పోయినవాడు మరెన్నడూ తిరిగిరాడనీ అంటుంది. ఈ మాటలు దేవుడు వ్రాయించినవి. నమ్మాల్సినవి దేవుని మాటలే. దీనిపై మీ స్పందన, మరింత వివరణకు కార్యాలయానికి వ్రాయండి. *- బ్రదర్ కనకరాజు*



## పుట్టినరోజు శుభాకాంక్షలు

నవంబర్ 29న పుట్టినరోజు జరుపుకున్న

**చి॥రాహుల్ జెన్నీ**కి

ప్రేమపూర్వక శుభాకాంక్షలు

తల్లిదండ్రులు : డా. దిలీప్‌కుమార్ దంపతులు మరియు బంధువులు

లతా క్లినిక్, జి. సిగడాం, శ్రీకాకుళం జిల్లా.

# విమోచన పండుగలు
## (రక్షణ సభలు)




***విశాఖపట్నం, అక్టోబర్ 24-28 :*** అక్కయ్యపాలెం దరి షాదీఖానా కళ్యాణమండపంలో విమోచన పండుగలు (రక్షణ సభలు) జరిగాయి. పాస్టర్ పరమానందం, ఆయన కుమారులు బ్రదర్ ఎలీషా ఆనంద్, శ్యామ్ ఆనంద్‌లు నిర్వహించిన సభలు ప్రతీయేటా జరుగుతాయి. బెతెస్థ మినిస్ట్రీస్ తరపున పాస్టర్ పరమానందం విశాఖ, తూ.గో., ప.గో. జిల్లాల్లో పరిచర్య జరిగిస్తుంటారు. ప్రతీచోటా ప్రతీయేటా సభలు జరుపుతారని ఆయా ప్రాంత కాపర్ల అంటుంటారు. ఈ సభల్లో ఆయా జిల్లాల నుంచి కాపర్లేగాక విశ్వాసులూ వేలాదిగా పాల్గొన్నారు. అందరికీ సదుపాయాలు కల్పించుటలో పాస్టర్ పరమానందం కుటుంబం, సంఘస్తులు ఎంతో శ్రద్ధ కనబరుస్తారు. ప్రతీయేటా జరిపే ఈ సభల్లో వందల సంఖ్యలో నూతన విశ్వాసులు బాప్తిస్మాలు తీసుకుంటారు. వారంతా ఆయా జిల్లాల నుంచి వచ్చి సభలు జరిగినన్ని రోజులు వాక్యం విని బాప్తిస్మం పొందుతారు. బెతెస్థా సంఘస్థులేగాక, ఆయా జిల్లాల నుంచి వచ్చిన కాపర్లు, విశ్వాసులు కూడా ఈ బాప్తిస్మ కార్యక్రమాన్ని గురించి ఎంతో సంతోషంగా చెప్పుకుంటుంటారు. పాస్టర్ పరమానందం అనేకులకు బాప్తిస్మాలు ఇచ్చుటలో ఎంతో ఆనందిస్తుంటారని వారు సాక్ష్యమిస్తుంటారు. ప్రతీయేటా వందల్లో బాప్తిస్మాలకు విశ్వాసులను సిద్ధపరచుట విశాఖ జిల్లాలో మరెక్కడా చూడలేం. వినలేదు కూడా అంటూ కాపర్లే సాక్ష్యమిస్తారు. షాదీఖానా కళ్యాణ మండపం ఇతరులదైనా ప్రతీయేటా జరుగుతున్న బాప్తిస్మాల కార్యక్రమం గురించి అక్కడ ఓ కుండీనే కట్టించారు పాస్టర్ పరమానందం కుటుంబీకులు. అందుకు కళ్యాణ మండపం వారు అనుమతించడం విడ్డూరంగా చెప్పుకుంటారు. ఈ కళ్యాణమండపం ముస్లిం సోదరులదని తెలుస్తోంది. పాస్టర్ పరమానందం మరియు వారి కుమారులు, కోడళ్లు సేవలోనే ఉన్నారు. మొత్తం కుటుంబం ఇలా ప్రభుసేవలో తలమునకలవడం చాలా అరుదుగా చూడగలమని విశాఖలోనే ఇతర సేవకులు భావిస్తారు. కుటుంబమంతా దేవుని సేవ చేస్తుంటే ఆ కుటుంబానికి అన్నీ తానే సమకూర్చుట దేవునికి తగునన్నది ఎందరో చెప్తుంటారు. అది ఇప్పటికే ఎందరో సేవకుల కుటుంబ సాక్ష్యాల వల్ల నిరూపణ అయ్యిందని దేవుని స్తుతించు విశ్వాసులూ ఎక్కువగానే ఉన్నారు. రాబోవు రోజుల్లో పాస్టర్ పరమానందం, బ్రదర్ ఎలీషా ఆనంద్, బ్రదర్ శామ్ ఆనంద్‌లు ప్రభువు పరిచర్యలో మరింతగా వాడబడాలని విశ్వాసులు సంతోషంగా తెలిపారు.





# పి.డి. సుందర్రావు X రంజిత్ ఓఫీర్

## మళ్ళీ మొదలైన గొడవ!



❑ విపరీత విమర్శలు ❑ వ్యక్తిత దూషణలు ❑ వారి అభిమానుల్లోను అదే జాడ్యం

❑ వీరి బోధల్లో తప్పులు లేవా? ❑ వాటిని ఎత్తిచూపి వీరి నోళ్లు మూయించువారు ఎప్పుడొస్తారో...? అంటూ అనేకమంది రాష్ట్రవ్యాప్తంగా చర్చించుకుంటున్నారు.

**ఓఫీరును గూర్చి పి.డి. సుందరరావు విమర్శ**

- ఓఫీర్‌పై అరెస్టు వారెంట్
- ఆదివారం ఆరాధన సెల్‌ఫోన్‌తో చేస్తున్నాడు
- జ్ఞానంలేని బోధలతో భ్రష్టుపట్టిస్తున్నాడు
- హిందువులతో హిందువుడని, ముస్లింలతో ముస్లింనంటాడు
- వెనుకున్న వారందరూ రౌడీలు, గుండాలే
- వాడు రాసిన 'హైందవ క్రైస్తవ్యం' పుస్తకంపై కేసు నమోదు
- భార్యను విడిచాడు... వెర్రిఫీరు ఓఫీరు

**పి.డి. సుందరరావును గూర్చి ఓఫీరు విమర్శ**

- చాలెంజ్ అంటాడు కాని రాడు
- రాజ్యాంగాన్ని, సుప్రీం కోర్టు జడ్జీలను బేఖాతరు చేసేట్లు మాట్లాడతాడు. కడకు రాష్ట్రపతిని కూడా లెక్క చేయనంటాడు
- ఒకే కప్పు క్రింద ముగ్గురితో కాపురం
- తాను పిలుస్తాడు ఎదుటివారు రాకుంటే ఓడిపోయినట్లేనని ప్రకటించుకుంటాడు
- ఒకవేళ పోటీకి వస్తే నీవు నాకు సరిపోవు నా స్టూడెంట్ చాలంటాడు.
- వింతవింత పోకడలు కన్పరుస్తాడు పిడి బందర్రావు....

పైన మీరు చదివినవే గాక ఇంకా అనేక రకాల విమర్శలతో పిడి సుందర్రావు, ఆయన వర్గీయులు ఓ ప్రక్క , ఓఫీరు ఆయన వర్గీయులు మరో ప్రక్క క్రైస్తవుల్లో అలజడి సృష్టిస్తూ గలిబిలికి గురిచేస్తున్నారని రాష్ట్రంలో చాలా ప్రాంతాలవారు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇదెంతమాత్రం వారికి తగదని హితవు పలుకుతున్నారు. క్రైస్తవ బోధకుల్లోనే ఇలాంటి గొడవలు మొదలైతే ఎలా అంటు ప్రశ్నిస్తున్నారు. ప్రేమయైన దేవున్ని ప్రకటించు వీరిలోనే ప్రేమలోపిస్తే ఇతరులకు ఏం చెబుతారంటున్నారు. ఇంకా చెప్పాలంటే వీరిద్దరి బోధల్లోను చాలా తప్పులున్నాయంటున్నారు. తప్పులు చెబుతూ క్రైస్తవులను తికమకపెడుతున్న వీరు, ఇతరుల బోధల్లో తప్పులను ఎత్తిచూపుట హాస్యాస్పద మంటున్నారు. యేసును ఎవరేమన్నా పట్టించుకుంటారోలేదో తెలియదుగాని వారిని మాత్రం ఎవరైనా ఏమైనా అన్నారంటే ఇక వారి భరతం పట్టేందుకు ప్రయత్నిస్తారని వారిని వెంబడించే వారిని గూర్చి చెప్పుకుంటున్నారు. బెదిరింపులకు కూడా తెగబడుతుంటా రంటున్నారు. వీరి బోధల్లో గల అనేక తప్పులను ఖండిస్తూ వీరిని వీరిలాంటి వారందన్నీ సరిచేసే వారికోసం రాష్ట్ర క్రైస్తవ్యం ఎదురు చూస్తుందంటున్నారు. అట్టి వారెక్కువై ఇలాంటి గొడవలకు తెరదీసే బోధకులకు బుద్ధిచెప్పు రోజులు ఇప్పుడే రావాలంటూ ప్రభువును ప్రార్ధిస్తున్నామంటున్నారు. దేవుడు మా ప్రార్ధన తప్పక విని తన నామానికి మహిమ తెచ్చుకోగలరన్న ఆశాభావాన్ని రాష్ట్రవ్యాప్త క్రైస్తవులెందరో వ్యక్తపరుస్తున్నారు. మరి కొందరైతే... ఎందరో దుర్భోధకుల తప్పుడు వివరణలకు సరియైన వివరణలతో చెక్ చెప్పిన 'క్రైస్తవనాడు' ఈ విషయంలో చొరవచేసుకోవాలని కోరుతున్నారు. క్రైస్తవేతరులు బైబిలుపై లేవనెత్తిన ప్రశ్నలకు తగురీతిన అనగా తిరిగి ప్రశ్నించలేని స్థితిలోకి వారిని నెట్టివేసే సమాధానాలిస్తున్న 'క్రైస్తవనాడు' పేపరుకు ఆ సత్తా ఉందని మా నమ్మకమంటున్నారు.

***పాఠకులకో విన్నపం!*** 'క్రైస్తవనాడు' రాష్ట్రవ్యాప్తంగా అనేకమంది పాఠకుల అభిమానాన్ని చూరగొనుటకు కారణం లేఖనాలను అందరికి అర్థమయ్యే రీతిలో సుళువుగా వివరించుటయే.. అదీ లేఖనానుకూలంగా! ఇప్పటికే ఎందరో చేస్తున్న తప్పుడు బోధలను ఖండించి సరియైన బోధేంటో రుచిచూపాం. అనేకులు బైబిల్‌పై లేవనెత్తిన ప్రశ్నలకు తిరిగి ప్రశ్నించలేని విధంగా సమాధానాలూ ఇచ్చాం. అందుకు 'దేవునికి స్తోత్రము'. మీ కోరికపై ఈ విషయంలో కూడా తగిన సమయంలో తగురీతిగా స్పందిస్తాం. వారి వారి బోధల్లో... బ్రతుకు బాధల్లో గల అనేక విషయాలు బైబిల్ బట్టి చర్చిస్తాం. తద్వారా పాఠకులు నిజానిజాలేంటో సుళువుగా తెలుసుకోగలరు. ప్రతివారిలోను మంచి చెడులు రెండూ ఉంటాయన్నది అత్యధికుల నమ్మకం. కాబట్టి బైబిల్‌ను బట్టి త్వరలో ప్రతి విషయం మీద వివరణలు మీరు నూతనసంవత్సరం(2012)లో రాబోవు 'క్రైస్తవనాడు'ల్లో చదువగలరు. – బ్రదర్ వైకెయార్

## 'క్రైస్తవనాడు' ఎందుకు చెప్పుకోవట్లేదు? : పాఠకుల సూటి ప్రశ్న!

**★ నిన్ను ఆశీర్వదించువారిని ఆశీర్వదించెదను. నిన్ను దూషించువాని శపించెదను**

'క్రైస్తవనాడు' పేపరూ పై వాగ్దానాన్ని నోచుకుంది. ఆ వాగ్దానానికి సంపూర్ణ అర్హత గలదిగా ఉంటూ, నేటి దినాల్లో ఓ గొప్ప సాక్ష్యంగా కనబడుతోంది. 'క్రైస్తవనాడు' పేపరును మొదట్నుంచి అనగా గతారేండ్లగా ప్రేమిస్తూ సహకరిస్తున్న అనేకమంది పాఠకుల మనోభావాలే ఇవి. వాటిలో ప్రతిదానికి 'క్రైస్తవనాడు'లో వచ్చిన శీర్షికలే రుజువులు. ఇవి క్రైస్తవ పేపర్లలో అనూహ్యంగా కన్పడే ఆశ్చర్యకర అసాధారణ సంగతులు. 'నిన్నుఆశీర్వదించువారిని ఆశీర్వదించెదను. నిన్ను దూషించువాని శపించెదను' అన్న దేవుని వాగ్దానం బైబిల్లో చూడగలం. అది నేడు 'క్రైస్తవనాడు' పేపరు యెడలనూ సంపూర్ణంగా నెరవేరుతోంది. 'క్రైస్తవనాడూ' మేము కలసి చేసిన ప్రార్ధనలకు దేవుని జవాబుగా 'వర్షాలు కురియుటే' నిదర్శనం. ఇదీ చర్చే అని ఓ షామియానా టెంట్ వేసి నడుపుతున్నదాన్ని ప్రచురించారు. అది పక్కా బిల్డింగుగా మారిందని తెలుస్తోంది. మీరెందుకు ఆ విషయం ప్రచురించుకోలేదు. ఇలా ఎన్నో సంఘటనలున్నాయి. మాకు తెలుసు. అవి రాబోవు రోజుల్లో తప్పక ప్రచురించండి. ఇది మా అభ్యర్ధన. నిన్న అక్టోబరు పేపర్లో రాష్ట్రంలో పరిణామాలు చక్కబడి శాంతివంతంగా ఉండాలని ప్రార్ధిస్తే.. దేవుని జవాబు మనకు తెలిసిందే. రాష్ట్రంలో శాంతియుత వాతావరణమేర్పడింది. ఇక్కడ మరో విషయం చెప్పక తప్పదు. 'క్రైస్తవనాడు' మంచిగా సేవచేస్తున్న వారిని గురించి వ్రాస్తే వారు మరింతగా ముందుకెళ్తున్నారు. సేవలో లోపాలను ఎత్తిచూపినప్పుడు సరిచేసుకోకుంటే సేవలో వెనుకబడి'పోయిన' వారూ గలరు. అందుకే మేం 'క్రైస్తవనాడు'ను గురించి ఇలా చెప్పుకుంటాం. సహకరించి దీవించబడిన వారి సాక్ష్యాలు గమనిస్తే ఓ సంగతి ఇట్టే తెలుస్తోంది. 'క్రైస్తవనాడు'కు వారు సహకరించుటకు ముందుకంటే, సహకరించిన తర్వాత వారు లోకంలో ఎంతో ఘనంగా కన్పడుటా చూడగలుగుతున్నాం. ఆయా వివరాలు సంపూర్ణంగా ఇస్తూ మీరెందుకు ప్రచురించుటలేదు? అవి చదివిన వారనేకులు అలానే మేలుపొందుట మంచిదే కదా? అంటూ పాఠకులు నన్నేగాకుండా మా కుటుంబీకులను, నా తోటి దేవుని జతపనివారిని సూటిగా ప్రశ్నిస్తున్నారు.

ఆశీర్వాదాలకు సంబంధించి అప్పుడప్పుడు వీలునుబట్టి ప్రచురించాం. ఇకపై ప్రతినెల ఓ పేపర్లో ఇచ్చేందుకు ప్రయత్నిస్తాం. ఆ విధంగా వారి కోరిక సంపూర్ణంగా తీరుతుందని మా నమ్మకం. మా కొరకు మీ కుటుంబ ప్రార్ధనల్లో ప్రార్ధించగలరని కోరుతున్నాం. - ఎడిటర్


# 'వరపుత్రుడు' ఎవరు?
# 'యేసుక్రీస్తు' చిత్రపటం ఉండొచ్చా?

పై రెండు అంశాలకు సంబంధించిన వివరణ బైబిలు లేఖనాల వెలుగులో **జనవరి 'క్రైస్తవనాడు'**ల్లో ఇచ్చేందుకు ప్రయత్నిస్తాం. తప్పక చదవండి. చందాదారులకు మాత్రమే **'క్రైస్తవనాడు'** సక్రమంగా అందుతుందని గమనించండి.

డబ్బులిచ్చినంత మాత్రాన ఎవర్నైనా **'వరపుత్రుడని'** వర్ణించవచ్చా? అది దేవునికి వ్యతిరేకం కాదా? అలా వ్రాసిన వారికి, చెప్పే వారికి బైబిల్లో అవగాహన లేశమాత్రమైనా ఉందంటారా? అని ప్రశ్నించువారు అనేకులు. **'వరపుత్రుడు'** అని యేసును గూర్చి ఓ వివరణ **'క్రైస్తవనాడు'** ఇస్తే చదవాలనుకుంటున్నామన్న వారి కోరిక త్వరలో తీరిపోనుంది. అదేగాక **'యేసుక్రీస్తు చిత్రపటం ఉండొచ్చా?'** అన్న వివరణా ఇస్తాం.

ఇప్పటికే **'యేసుక్రీస్తు'**కున్న అనేక నామములతో మొదటి పేజీలోనే వివరణలిచ్చింది **'క్రైస్తవనాడు'**. అట్టి వివరణలిస్తున్న ఎడిటర్‌గల తొలి పేపరు మన రాష్ట్రంలో **'క్రైస్తవనాడు'** మాత్రమే. ఇది మీ అభిమానపూర్వకమైన అభినందన. ఇది ఇప్పటివరకు నాకే తెలియని సంగతి. దాన్ని బట్టి పాఠకులైన మీకు మా కుటుంబ పక్షాన వందనాలు చెబుతున్నా. *-ఎడిటర్.*

# సంఘమంటే?!



నీవు నిర్మించిన ఓ పాకో, పెంకుటిల్లో, రేకుల షెడ్డో, మేడో, బిల్డింగో లేక ప్యాలెస్సో కాదు. నీవు, నేను మనందరం కలిస్తేనే సంఘం. అదే క్రీస్తుకు శరీరం. ఆ శరీరానికి ఆయనే శిరస్సు. 'సంఘం' అన్నదానికి పరిపూర్ణ నిర్వచనమిదే. ఆ 'సంఘం' లోనున్న వారే యేసుక్రీస్తుకి సహోదరులు, సహోదరీలు. వారు క్రీస్తువారు. వారి క్రీస్తు దేవునివారు. ఇదే బైబిలు చెప్పిన నిజం -వైకెయార్

# క్రైస్తవేతరులకు

క్రైస్తవులు యేసుక్రీస్తును గూర్చి ఇతరులకు సులువుగా తెలిపేందుకు

## సువార్త సులువుగా...

ఒక వస్తువును చేసినవారే ఆ వస్తువును గురించి చెప్పగలరు. ఆ సూత్రాన ఈ సృష్టిని గురించి దేవుడే చెప్పగలరు. ఎందుకంటే దేవుడు సృష్టిని చేసారని ఆస్తికులు నమ్ముతారు. అయితే సృష్టిలోనున్న అనేక విషయాలపై అనేక సందేహాలు వ్యక్తమవుతూనే ఉన్నాయి. అలా ఉత్పన్నమయ్యే ప్రతి ప్రశ్నకు, సందేహానికి జవాబు దేవుడైనా చెప్పాలి లేక ఆయన గ్రంథమని పేరుగాంచిన ఏదో ఓ పుస్తకం చెప్పాలి. మనుష్యులు ఇప్పటివరకు దేవుని చూచిన దాఖలాలు లేవు. కాబట్టి ఆయన ప్రత్యక్షంగా కన్పడి ఎవరికైనా చెప్పారన్నది నమ్మదగింది కాదన్నది అనేకుల అభిప్రాయం. లోకంలో ఇన్ని తర్జనభర్జనలుండగా క్రైస్తవులమైన మనం బైబిలు దేవునిచే వ్రాయించబడిన గ్రంథమని అందు అన్ని విషయాలు తెలియజేయబడియున్నాయని చెబుతున్నాం. వాటిని నమ్మినవారు, నమ్మనివారూ ఉన్నారు. మనం చెప్పే వివరణ, వేసే ప్రశ్న ఇతరులను ఆలోచింపజేయగలగాలి. స్పందింపజేయగలగాలి. అప్పుడే మనం బైబిల్లోనున్న విషయాన్ని ఇతరులకు ఓ క్రమంలో చేరవేసినట్లు. అలాంటి ఓ వివరణ మీ కోసం...

## గాలి

'కాలుష్యం'. ఇప్పుడీ సంగతి ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల్లోనూ హాట్ టాపిక్. అనేక విషవాయువులు ప్రకృతి సమతౌల్యతను దెబ్బతీస్తున్నాయన్న చర్చలు ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్నాయి. అందుకు కారణమైన పరిశ్రమలు, యాంత్రిక పరికరాలు, వాహనాలపై నియంత్రణాచర్యలు చేపడుతున్నారు. అది మంచిదే. కాని ప్రపంచం ఆలోచించని సంగతి ఇక్కడొకటుంది. అదేదనగా ప్రపంచంలో అనేక రకాలుగా ప్రజలు 'గాలిని' పొల్యూట్ చేస్తూనే ఉన్నారు. అలా గాలిని మనం రకరకాలుగా కలుషిత పరుస్తుండగా ఇప్పటికి ఉన్న గాలి అంతా ఎప్పుడో విషతుల్యమై యుండాలి గదా? అనంత విశ్వమంతా గాలి ఉందో లేదో మనకు సంపూర్ణంగా తెలియదు. భూగోళాన్ని దాటి పైకి వెళ్తున్న కొలదీ గాలి ఉండదని మనకు తెలుసు. అందుకే అంతరిక్ష ప్రయాణికులు తయ వెంట 'ఆక్సిజన్' తీసుకెళ్తుంటారు. తద్వారా వారక్కడ జీవిస్తారు.

మన స్వయంకృతాపరాధముల వల్ల భూగోళపు హద్దు వరకున్న గాలిని నిత్యం కలుషితం చేస్తున్నా..గాలి మొత్తం కలుషితమవట్లేదన్నది 'గమనార్హం'. ఇదెలా సాధ్యమో చెప్పండని ప్రశ్నించాలి. గాలి కలుషితమైతే జీవుల మనుగడ ఎప్పుడో నాశనమవాలి! అలా అవలేదే అని కూడా అడగండి. అంటే భూ ఆవరణంలో ఉన్న గాలి మాత్రమే ఉండి ఉంటే, క్రొత్తగాలి దానికి చేరకుంటే.. ఉన్నగాలెప్పుడో కలుషితమైపోయేది. అందువల్ల మనతోబాటు సమస్తజీవం సమూలంగా నాశనమయ్యేవి. అలా నాశనం కాకుండేట్లు దేవుడు నిత్యం నూతన గాలిని మనకొరకు పంపుతూ పర్యావరణాన్ని కాపాడుతున్నారు. ప్రకృతి సమతౌల్యతను తన చిత్తప్రకారం రక్షిస్తున్నారు. అందుకు సాక్ష్యం బైబిల్ ఇచ్చింది. అందువల్ల బైబిలు దేవుడు వ్రాయించిన గ్రంథమని మేము నమ్ముతున్నామని చెప్పండి. బైబిల్లో ఉన్న వచనం...

★ **'తన నిధులలో' నుండి 'గాలిని' ఆయన బయలు వెళ్లజేయును.**

చదివారుగా! మనం పకృతిలోని గాలి విషతుల్యంగా మార్చేస్తున్నా దేవుడేమో 'తన నిధులలో' (బహువచనం వాడబడింది. దేవుని నిధులు ఇంకా ఉన్నాయన్న మాట! అవేంటో తదుపరి సంచికల్లో వివరిస్తాం, క్రైస్తవనాడులను ఫాలో అవండి.) నుండి గాలిని బయలుదేరజేస్తున్నారు. తద్వారా సమస్త జీవకోటిని కాపాడుతున్నారు. మనమాయన బిడ్డలం కాబట్టి మన గురించి ఆయన నిత్యం పరితపిస్తుంటారు. మనల్ని బట్టి సమస్త జీవకోటికి ఆధారభూతమైన గాలిని ఎప్పటికప్పుడు ఆయన అనుగ్రహిస్తున్నారు. తద్వారా జీవరాశులన్నీ జీవిస్తూ మనకు అనేక రకాలుగా ఉపయోగపడుతున్నాయి.

గాలి మనకు కనబడదు. స్పర్శ ద్వారా మాత్రమే గుర్తించగలుగుతున్నాం. అందువల్ల ఎక్కడనుంచి, ఎటునుంచి వస్తుందో ఎరుగము. అలాగే ఎటు వెళ్తుందో కూడా ఎరుగలేకున్నాం. కాని దేవుడు బైబిలు ద్వారా ఆ విషయాన్ని కూడా బయల్పరచారు. అందుకు సంబంధించిన బైబిల్లో గల వచనాలు....

★ **తూర్పు 'గాలి' యెక్కడనుండి వచ్చి భూమి మీద నఖ ముఖములను వ్యాపించును?**

★ **'గాలి' దక్షిణమునకు పోయి ఉత్తరమునకు తిరుగును; ఇట్లు మరల మరల తిరుగుచు 'తన' సంచారమార్గమున తిరిగి వచ్చును.**

పై రెండు వచనాలద్వారా గాలిని గూర్చి మనం బైబిలు ద్వారా తెలుసుకున్నాం. ఇది ఆలోచించేవారికి ఆశ్చర్యకరంగా ఉంటుంది. శాస్త్రవేత్తలు సహితం చెప్పలేని సంగతులు కోట్లాదిమంది ఎరుగని ఇటువంటి విషయాలు కేవలం బైబిలు చదువుటద్వారా మనం తెలుసుకుంటున్నామన్నది ఎంతో సంతోషించదగ్గ విషయం. అందుకు 'దేవునికి స్తోత్రము'. ఇన్ని చెప్పిన దేవుడు మరోమాట కూడా చెప్పారు.

★ **గాలి ఏ త్రోవను వచ్చునో నీవెరుగవు.**

పై మాట ఎంత నిజమో ఓ సారి ఆలోచించండి. ఈ ప్రపంచంలో ఎవరూ చెప్పలేనిది. దాన్ని చేసినవాడే చెప్పగలిగినది. కాబట్టే మనుష్యులు ఎన్ని ప్రయోగాలు చేసినా, ఎంతగా లెక్కలుగట్టినా అవన్నీ ఈ విషయంలో నిష్ప్రయోజనమౌతున్నాయన్నది మనమెరిగిందే. ఇతరులకు సువార్త ఇలా ప్రకటిస్తే వారిని అది తప్పక ఆలోచింపజేస్తుంది. మరోసారి మరో అంశంతో కలుద్దాం. మరిన్ని విషయాలు మేము మీకు తెలియజేసేట్లు 'క్రైస్తవనాడు' కొరకు మీ కుటుంబ ప్రార్థనల్లో గుర్తుంచుకోమని కోరుతున్నాం.

క్రైస్తవనాడు మొదటిపేజీలోను, ఇచ్చటను ఇవ్వబడింది ఇతరులను నొప్పించక సువార్త చెప్పుట ఎలాగో క్రైస్తవులకు నేర్పుటయే

వైకెయార్

An Upgraded Episcopal Diocese and Public Religious Charible Trust (F.T. Act 1882-Regd. No. 529/06) REgistered Under Section 12AA (1) (B) (i) of the income Tax Act. 1961. Scheduled under part 1 Section 5 (1) part IV Sections 32,33,34,37, and Part VI section 64 of the Indian Christian Marriage Act 1872. (15/1872) Constituted under the Christian clergy Rotes amd tradotions.

BY LOVE SERVE ONE ANOTHER · INA DIOCESE · INDIA

INDIAN NATIONAL APOSTOLIC DIOCESE - INA - DIOCESE

#7, Church Street, Ashok Nagar, Gudiyatham - 632 602. Vellore District. T.N. India

INA డయాసిస్ వారి ద్వారా నిజముగా దైవసేవలో సంఘము ఉన్న దైవజనులకు భారతదేశచట్ట ప్రకారం

మీరే వివాహములు చేయుటకు EPISCOPAL అధికారము కల్పించబడును.

మరియు Theological B.D. ట్రైనింగ్ చేయుటకు ప్రవేశము కల్పించబడును.

INAD ద్వారా వివాహ లైసెన్స్ కావలసినవారు :

1. 5 పాస్‌పోర్టు సైజు, 5 స్టాంప్ సైజు ఫోటోలు జతపరచవలెను.

2. ఐడెంటిటి కార్డు (రేషన్, డ్రైవింగ్, ఓటరు) ఏదో ఒకటి జతపరచవలెను.

వివరములకు, అప్లికేషన్ కొరకు : రెవ.డా।। జె. ప్రభుదాస్

INAD Oversear, అమరావతి ప్లాట్స్, చెంచుపేట, తెనాలి - 522 202. గుంటూరు జిల్లా. సెల్ : 9000393710

***లోకోక్తులు:***

❖ నువ్వు నువ్వుగా ఉంటే, నిన్ను మించిన అర్హతలు ఉన్నవాళ్ళు, నీకంటే గొప్పవాళ్ళు ఎవ్వరూ లేనట్టే
- ఫ్రాంక్ జె. గిబ్లిన్

❖ ఇది చాలా క్లిష్టమైన సమస్య అనే సాకు వద్దు. క్లిష్టమైనది కాకపోతే అది సమస్య ఎందుకవుతుంది.

❖ వైఫల్యం ఎదురవగానే నిరాశ చెందకూడదు. అది కొత్త ప్రేరణకు పునాది కావాలి.

# దుర్భోధక దురాశపరుల క్రియలపై వాక్యంతో పోరాడండి!
# మతబేధ బోధలు...గలిబిలికి లోనౌతున్న క్రైస్తవులు!!

**రా**ష్ట్రంలో అత్యధిక జిల్లాల్లో జరుగుతున్న చర్చలు ఇలా సా...గుతున్నాయి. కొందరు ఇతరుల గ్రంథాల్లో యేసు ఉన్నాడంటారు. మరి కొందరు ఇతరులు మన యువతీయువకులను ప్రేమ పేరున నాశనం చేయడానికి చూస్తున్నారంటారు. అందునా యువతులపైనే అధికంగా దృష్టి సారిస్తున్నారంటారు. బైబిలును విమర్శించువారు, తెలుగు బైబిల్లో అనేక తప్పులున్నాయంటున్నవారు ఇతరుల్లోనేగాక క్రైస్తవుల్లోనూ బయల్దేరుతున్నారు. మనీ సర్క్యులేషన్ స్కీములు, రకరాల ప్రలోభాలతో అత్యాశాపరులైన వారినేగాక అమాయక క్రైస్తవుల్నీ మోసగించే వారెక్కువై పోతున్నారు. **ఇక విదేశీ, స్వదేశీ ధనవంతుల వద్ద ఆర్ఫనైజ్ హోంల పేరట దండుకొంటూ పండగ చేసుకుంటున్నవారు దినదినం పెరిగిపోతున్నారు.** ఇక బైబిలు నేర్పాలంటే కాలేజీలుండాలి. అందుకు విలాసవంతమైన బిల్డింగులుండాలని చెబుతూ దేశ విదేశాలు తిరుగుతూ పబ్బం గడుపుకొనేవారూ లేకపోలేదు. స్థలాలు, బిల్డింగులు కూర్చుకుంటే చాలు, ఆస్తులు సమకూడినట్లేనన్న భావన వారిచే ఆ పనులకు పురిగొల్పుతుందటున్న విమర్శకులూ ఉన్నారు.

వాడి బోధ తప్పంటూ వీడు, వీడి బోధ తప్పంటూ వాడు బయల్దేరుతున్నారెందరో. అవును, వాడిబోధ, వీడి బోధా తప్పవచ్చేమోగాని దేవుని బోధే సరైనదన్న మా బోటి వారెందరోగలరు. ఎందుకంటే బోధ ఎవడిదీ కాదు. ఎవడి కుటుంబానికి చెందినదీ కాదు. బోధ దేవునిది. అది అందరిదీ. ఏ ఒక్కడిదో కాదు. అలాగే ఎవడి 'శిష్యులు' వారికున్నారు. యేసుకి శిష్యులు మాత్రం వారిలో లేకుండుటే బహు దురదృష్టకరం.

ఇక విశ్వాసులైతే.. బోధకులను మాత్రమే అనుసరిస్తున్నారు. ప్రవర్తనలో మరీ విడ్డూరం కన్పరుస్తుంటారు. యేసుక్రీస్తుని ఎవడు ఎలా బోధించినా వారికి ఏమీ పట్టదు. శవాల్లా చలనమే ఉండదు. అదే వారు అనుసరిస్తున్న లేక అభిమానిస్తున్న బోధకులనేమైనా అన్నామా? ఇక మన పనిసరి.. అంతే సంగతులు! ఫోన్లతోను, వీలుంటే ఎదురుపడి ఒకటే గోల. అంతేగాని మనమన్నదాంట్లో నిజానిజాలెంతున్నాయన్న 'ఆలోచన' వారిలో మచ్చుకైనా కానరాదు. ఎందుకంటే వారు 'వ్యక్తుల్ని' ఆరాధిస్తారు. ఆయా వ్యక్తులెప్పుడు చస్తారో ఎవరికీ తెలియదు. చావేలేని మన తండ్రియైన దేవుని, మరణాన్ని జయించిన కుమారుడైన యేసుక్రీస్తుని మాత్రం ఎవరేమన్నా వీరికి కించిత్ బాధ కలుగకపోవుట కడుశోచనీయం.. ధౌర్భాగ్యం కూడా!

కొందరైతే వారి తల్లిదండ్రులను, కుటుంబీకులను గూర్చి మాట్లాడుతూ వారు, వీరు అంటూ అతిమర్యాద వొలకబోస్తుంటారు. అదే క్రీస్తుని గూర్చి చెప్పేటప్పుడు మాత్రం యేసు చెప్పా'డు', చేసా'డు' అంటూ మర్యాదేలేని ఏకవచన ప్రయోగాలు అతి జుగుప్సాకరం అన్పించేట్లు చేస్తుంటారు. విశ్వాసుల ఇంటికెళ్లి మరీ పొగడి పబ్బంగడుపుకుంటారు. వారి ప్రవర్తన విశ్వాసులకు ఆశీర్వాదాలను తేలేదు. విశ్వాసులకు క్రీస్తును వివరించాలి. యేసును గూర్చి ఇతరులకు చెప్పుటెలాగో నేర్పాలి. అలా నేర్పాలంటే ముందు వారు నేర్చుకోవాలిగదా!

ఇలాంటివెన్నో నేడు క్రైస్తవ్యంలో స్పష్టంగా కన్పడుతున్నాయి. వీటిని ఎవరు అరికడతారు? ఎవరో ఒకరు రావాలి, మార్టిన్ లూథరే మరలా రావాలి అంటూ పనికి మాలిన ఎదురు చూపులు చూచేట్లు చెప్పేవారూ ఉన్నారు. వీరేమీ పనికిరాని వారన్నట్లు! నిజమే, పనికొచ్చే వారైతే ఇంకొకరి గూర్చి ఎదురు చూడరు. మనమే ఎందుకు కాకూడదు? అని ఆలోచిస్తారు. మనమే మార్పుతేగలం అన్న ఆలోచనగలవారూ లేకపోలేదు. వారందర్నీ కలుపుకొంటూ ఇటువంటి లోటుపాట్లను సరిచేయాల్సిన అవసరం ఇప్పుడెంతైనా ఉంది.

**★ పరిశుద్ధులకు ఒక్కసారే అప్పగింపబడిన బోధనిమిత్తము మీరు పోరాడవలెనని మిమ్మును వేడుకొనుచు మీకు వ్రాయవలసి వచ్చెను.**

'క్రైస్తవనాడు'పాఠకుల్లో వాక్యాసక్తులే ఎక్కువ. అట్టి వారందరికీ మా విన్నపం.. దేవుని బోధ కోసం ఆరాటపడే, పోరాడే తత్వం గలవారు ప్రతి ప్రాంతంలోనూ ఉండకమానరు.

**★ ఈ సంగతులన్నియు మీరు ముందటనే యెరిగి యున్నను, నేను మీకు జ్ఞాపకము చేయగోరుచున్నదేమనగా...**

వారిని వెతికి దేవుని జతపనివారిగా తయారుచేసి ఏకభావంతో బయల్దేరండి. మీరు చేస్తున్న ప్రతి 'సత్కార్యం' రాష్ట్రవ్యాప్తంగా అనేకులకు చేరవేసే బాధ్యత 'క్రైస్తవనాడు' చూచుకొంటుంది. **మనలోకం 'పరలోకము' అంటూ 'నరలోకము'లో 'ఆస్తులు' కూర్చుకొని 'పోయే' వారిగా క్రైస్తవులుండరు.** ఇక్కడ ఉన్నదాంతోనే తృప్తిగా జీవిస్తూ సుఖసంతోషానందాలను మనలో ఇతరులకు ప్రస్ఫుటీకరించడమే క్రైస్తవ్యం. క్రీస్తుసాక్ష్యులుగా 'ఉండడమంటే' అదే. పనికి మాలిన సాక్ష్యాలు... ఒకనాటికి నిలబడని సాక్ష్యాలు 'చెప్పుకోవడం' క్రైస్తవ్యం ఎన్నటికీ కాదు. యేసు, ఆయన శిష్యులు మనకు మాదిరి చూపారు. ఆ శిష్యుల పేర్లు చెప్పక 'తండ్రియైన దేవుని, కుమారుడైన యేసుక్రీస్తుని ప్రకటించలేకున్నాం. అదీ దేవుడు వారికిచ్చిన ఆధిక్యత. వారికా ఆధిక్యత ఇప్పుడే కాదుగాని యుగాంతం వరకుంటుంది. అట్టి ఘనతా మహిమా ప్రభావములను తన చిత్తానుసారంగా మనకూ దయచేయుచున్న 'దేవునికి స్తోత్రము'.

**బోధల్లో ప్రశ్నలకు, సందేహాలకు వాక్యానుసార జవాబులకు విశాఖలో గల 'క్రైస్తవనాడు' ముఖ్య కార్యాలయానికి వ్రాయండి.**

-యేసుక్రీస్తునందు మీ సహోదరుడు వై. కనకరాజు

## అవునా? కాదా?

తమ సంస్థను విదేశాల్లో స్థాపించింది సేవచేయుటకా లేక దొడ్డిదారిన విదేశీ సొమ్ములు తమ అకౌంట్లలో జమచేసుకొనేందుకా? లెక్కా జమా లేకుండా ఆ సొమ్ములతో విలాసాలు వెలగబెట్టేందుకా? అవుననే అంటున్నారెందరో! దీనికి ఆయా సంస్థల వారు ఏమంటారో?!

## 'ఆమెన్', 'అల్లెలూయా' 'మరన్ఆత'(మరనాత)లు


# ఊత పదాలా?!

**ఆమెన్, అల్లెలూయా, మరనాత** పదాలను అనేక మంది ఊత పదాలుగా వాడుట కడుశోచనీయం.. దౌర్భాగ్యం కూడా! అవి ఊత పదాలు కావు. ఏదో ఒక చెడ్డ విషయం మాట్లాడి 'ఆమెన్' అన్నవారున్నారు. 'అల్లెలూయా' అన్నవారూ ఉన్నారు. ఇదెంత తప్పో గమనించండి. 'ఆమెన్' అంటే అలాగు జరుగుగాకని చెడ్డవి చెప్పినపుడు 'ఆమెన్' అంటే అలాగునే జరగాలని! అవి పలుకుతున్న వారైనా, బోధకులైనా ఆ విషయాన్ని గ్రహింపకుండుట దౌర్భాగ్యం. 'అల్లెలూయా' అంటే దేవుని స్తుతించమని బైబిలు చెబుతుంది. చెడు జరిగితే దేవుని స్తుతించాలా? ఇది మరీ దౌర్భాగ్యం. ఇట్టి దౌర్భాగ్యం క్రైస్తవేతరుల్లో మచ్చుకైనా కానరాదు. అలాగే 'మరనాత' అంటే 'ప్రభువా రమ్ము', 'ప్రభువు వచ్చుచున్నాడు', 'ప్రభువు వచ్చియున్నాడు' అని బైబిల్లో చూడగలం. వీరు మరనాత అనగానే నిజంగా ప్రభువు వచ్చేస్తే.. అలా పిలిచిన వారు పరలోకానికి వెళ్లేందుకు తాము సిద్ధపడి ఉన్నామన్న నమ్మకం వారికైనా ఉందని చెప్పగలరా? ఇంతకూ బైబిల్లో ప్రభువు మనం పిలిస్తే వస్తానన్నారా లేకా ఆయనే వస్తానని చెప్పారా? అందరూ మారి దేవుని చెంతకు చేరాలన్నది దేవుని కోరిక. అందుకే ఆయన ఆలస్యం చేస్తున్నారనీ వ్రాయబడింది. ప్రభువా రమ్మని పిలిచిన వారికి లోకమంతా మారిపోయినట్లు కనబడుతుందో ఏమోమరి! లేక అలా భ్రమపడుతున్నారేమో!! తమ బోధల్లో వాటిని ఊత పదాల్లా వాడుట అలవాటుగా చేసికొన్న వారు ఇకపైనైనా ఆ అలవాటును మానాలి. లేకుంటే శాపగ్రస్తులై భంగపడుట ఖాయం. ఎందుకంటే దేవుని మాట సరిగ్గా వినకపోవుట వల్ల మోషేకు జరిగిందేంటో మనకు తెలుసు. ఆనాడు జరిగినవి వ్రాయబడింది నేడున్న మనకు బుద్ధి కలుగుటకే నన్నది గ్రహించండి.

<u>ఓ చిన్న ఉదాహరణ:</u> యవ్వనస్తులను హెచ్చరిస్తూ... సాతాను గురి మీపైనే, మిమ్మల్ని వలవేసి నాశనం చేస్తాడంటూ 'ఆమెన్' అంటుంటారు. అంటే నాశనమవాలనా? ఇలా ఎన్నో! వినేఉంటారు. జాగ్రత్త సుమా!

నీ చేతుల్లో ఎంత ఖరీదైన బైబిలుందో దేవునికి అనవసరం. అది నీకు మేలు చేయదు. నీ చేతిలో అదో సామాన్య పుస్తకమే.





బైబిలు చదివి గ్రహించని వారి చేతుల్లో బంగారు, సిల్వర్ పూతలతో కూడిన బైబిలూ అలంకరణ ప్రాయమే!

<u>*లోకోక్తి:*</u> ✻ ప్రపంచంలో ఏ వ్యక్తికీ సాయపడనివాడు, ఏ వ్యక్తినీ సాయం అర్థించే హక్కు కలిగి ఉండడు. సహాయపడినవాడికే సాయం పొందే హక్కుంటుంది.

✻ కాలాన్ని వృధా చేయడమంటే నిన్ను నువ్వు దోపిడీ చేసుకోవడమే.

# క్యాలెండర్ల వ్యాపారం

సంవత్సరాంతపు దినాలోస్తున్నాయంటే చాలు, చాలామంది క్యాలెండర్లు అమ్ముకొనేందుకు ప్రయాసపడతారు. అందు డబ్బున్న వారు, డబ్బులేని వారూ ఉన్నారు. డబ్బులేని వారు అమ్ముకున్నారంటే సరే ఆవిధంగానైనా ఎవర్నీ అడుక్కోకుండా బ్రతుకుతున్నారనిపిస్తుంది. కానీ డబ్బున్న వారూ అలా అమ్ముకొనుట తగునా? తమవంతుగా ఎన్ని పంచగలరో అన్ని బీదలున్న సంఘాలకు ఇస్తే ఎంత బావున్ను అని చాలామంది భావిస్తున్నారు. విదేశీ స్వదేశీ సొమ్ములు దండుకుంటున్న మిషనరీలు, కాపర్లు కూడా ఇదే అదనుగా క్యాలెండర్ల వ్యాపారం వెలగబెడుతున్నారు. ఇది క్రైస్తవ లక్షణమేకాదన్నది బైబిల్లో పట్టున్న వారి అభిప్రాయం. ఈ వ్యాపారంలో పుస్తకాలు, పేపర్ల వారే గాక టి.వి. చానళ్లవారూ ప్రవేశించుట చూస్తుంటే.. ధన సంపాదనకు దీన్ని ఓ అవకాశంగా వాడుకొనుట దౌర్భాగ్యమన్న వారూ లేకపోలేదు.

'క్రైస్తవనాడు' గతేడాది, అంతకుముందు ఏడాది కూడా తన పాఠకులకే గాక అనేక ప్రాంతాల్లో వారికి క్యాలెండర్లను, పోస్టర్లను 'ఉచితంగా' పంచింది. ఇది 'క్రైస్తవనాడు' యెడల దేవుని కృపని ఎందరో తెలుపుతూ మాకోసం ప్రార్థిస్తున్నామని చెబుతుంటారు. అదే మాకున్న ఓ ఆశీర్వాదం. 'క్రైస్తవనాడు' ఏం చెప్పినా, ముందుగా తాను ఆచరించి చూపి తరువాత చెబుతుంది. మా బోధ ఒకలా, మా బాధ ఒకలా ఉండదని పాఠకులకు మాపై ఉన్న అభిప్రాయాన్ని మేము ఎన్నటికీ మరువం. అట్టి సాక్ష్యాన్ని మాకిచ్చిన 'దేవునికి స్తోత్రము'

# యేసుక్రీస్తు ఏ ఇంటికి అధిపతి?!

మానవ నిర్మితమైన మీ 'ఇంటి'కా? లేక దైవ నిర్మితమైన మీ 'ఒంటి'కా? ఓసారి ఆలోచించండి. గ్రహిస్తే 'యేసుక్రీస్తు ఈ ఇంటికి అధిపతి' అని మీ ఇంటి గోడకున్న బోర్డు మార్చక తప్పదు.. మార్చేస్తారు కదూ! -వైకెయార్

చందాదారులకు మాత్రమే 'క్రైస్తవనాడు' సక్రమంగా అందుతుంది!

## శ్రీకాకుళంలో

# మూడుదినాల కూటమి

రెవ.పి.ఎ.స్వామి స్థానిక హోటల్లో మూడుదినాలు ఉదయం నుంచి సాయంత్రం వరకు కూటములు జరిపారు. పరిసర ప్రాంతాలనుంచి కాపర్లనేకులు పాల్గొన్నారు. వారిని గ్రూపులుగా విభజించారు. ఒక గ్రూపు గురించి మరో గ్రూపు వారిచే ప్రార్థింపజేసారు. క్లాసులు చెప్పేందుకు విదేశీ మిషనరీ వచ్చారు. ఏర్పాట్లను రెవ.పి.ఎ.స్వామి దంపతులు పర్యవేక్షించారు. ఎసి హాలులో ఏర్పాటు చేయుటవల్ల వచ్చినవారందరికి వాక్యం కచ్చితంగా వినేందుకు అవకాశం కలిగింది. వచ్చిన కాపర్లు చివరి రోజున కూటమి తమనెంతో బలపరచిందని సాక్ష్యమిచ్చారు. వేదికపై ఎటువంటి కుర్చీలులేవు. ఆర్భాటాలు అసలే లేవు. రెవ.పి.ఎ.స్వామి వేదికపై క్రిందనే కుర్చున్నారు.







**మోసపోకండి!**

రాష్ట్రంలో చాలా ప్రాంతాల్లో...
మనీసర్క్యులేషన్ స్కీములతో...
మోసంచేస్తున్నక్రైస్తవులెక్కువైపోతున్నారు!
అటువంటి స్కీములతో మోసాలకు పాల్పడేవారు క్రైస్తవులే కారు.
విశ్వాసులూ జరజాగ్రత్త!
అనేకమంది కోరికపై.. చాలామంది ప్రయోజనార్థం జారీచేయబడింది.

<u>మీ ఉత్తరాలు పంపవలసిన చిరునామా</u>

**క్రైస్తవనాడు పోస్ట్‌బాక్స్ నెం.- 2, విశాఖ - 40.**

<u>గమనిక:</u> నూతన కార్యాలయాలు ప్రారంభాలవల్ల సమయాభావం ఏర్పడి అక్టోబర్ 16-31 & నవంబర్ 1-15 సంచికలు చేయలేకపోయాం. పాఠకులు గమనించి ఎప్పటివలె సహకరిస్తూ మాకొరకు ప్రార్థించాలని ఆశిస్తున్నాం.

## మీరు విన్న సంగతులే కావొచ్చు.. ఇప్పుడు మీకవి క్రొత్తగా అన్పిస్తాయి!?

## సర్వసత్యము సులువుగా...

మనలో అనేకులు.. కొందరు ప్రముఖ బోధకులు కూడా క్రీస్తు పేరట మిగతా వారికి వందనములు చెప్పుట వింటుంటాం.. చూస్తుంటాం. ఇది లేఖన ప్రకారం తప్పు. దాందేముందిలెండి అనిగాని, ఆ మాత్రానికేనా అని గాని తీసి పడేయకండి. దేవుడు బైబిలును వందల సంవత్సరాలు వేచియుండి అనేకులచే వ్రాయించారు. అవి భద్రపరచి ఉంచారు. అందుకు అనేకులు ఎన్నో వ్యయప్రయాసలకు లోనైయ్యారు . అంతగా దేవునిచే జాగ్రత్త చేయబడిందే నేడు మనచేతుల్లో ఉన్న బైబిలు. దాంట్లోనున్న ప్రతీ పదం యొక్క భావం దైవ నిర్ణయమన్నది గమనార్హం. ఆ పదాలు తెలిపే భావమే దైవోద్దేశ్యం. అది తెలిసిన తర్వాత కూడా మునుపు బోధించిన తప్పుడు బోధయే బోధిస్తాననుట మూర్ఖత్వం. అట్టి వారు దైవోగ్రతకు పాత్రులవగలరు. దైవోద్దేశ్యాలను దైవ చిత్తానుసారంగానే బోధించాలి. ఎవరిష్టం వచ్చినట్లు వారు చెప్పరాదు. అలా చెబితే వీరిష్టాలనే దైవోద్దేశ్యాలుగా బోధించి మభ్యపెట్టినట్లే! _ మనలో ఒకరి మాట మరొకరికి చేరవేయునప్పుడు ఏవైనా కలిపి చేరవేస్తేనే అర్థాలు మారి అనర్థాలకు దారితీస్తుంది. అట్టిది దేవుని మాటలను జాగ్రత్తగా చూచి చదివి గ్రహించక బోధిస్తే.. దేవునికి ఎంత కోపమొస్తుందో నన్న భయమైనా ఉండాలిగా!

### క్రీస్తు పేరట

'క్రీస్తు పేరట' దేవుని కార్యాలు మాత్రమే చేస్తూ కృజ్ఞతాస్తుతులు చెల్లింపమని ఉంది. 'క్రీస్తునందు' సహోదరులకు వందనములు చెప్పుచున్నట్లు బైబిల్లో అనేకచోట్ల ఉంది. కాబట్టి అలా మాత్రమే చెప్పొచ్చు. కాబట్టి 'క్రీస్తునందు' అన్న పదానికి 'క్రీస్తు పేరట' అన్న పదానికి గల భావంలో ఎంతో వ్యత్యాసముందని ఎరగాలి. ఆరెండింటికి అర్థాలు వేరు. దేవునికి చెల్లించాల్సింది దేవునికే చెందాలి. మనకు రావాల్సింది మనకే రావాలి. దేవుని హోదాలోకి మనమెళ్లుట గాని దేవుని మహిమను మనం పొందేందుకు గాని సాహసించరాదు. అలా చేసి ఎందరో చెడి'పోయారు'. అది క్షేమకరం కాదు.

★ మాట చేతకాని క్రియచేత గాని మీరేమి'చేసినను' ప్రభువైన యేసు ద్వారా

## క్రీస్తు పేరట వేడుకొనుట లేక వందనాలు చెప్పుటా తగదు!

తండ్రియైన దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచు, సమస్తమును 'ఆయన పేరట' చేయుడి.

ఆయన పేరట మనల్ని కార్యాలు చేయమని బైబిలు చెబుతుంది. ఆయన పేరట వేడుకొంటున్నాననుట తప్పు. ఉదాహరణకు ఏ పెద్ద కాంగ్రెస్ నాయకుడైనా మన ముఖ్యమంత్రి అయిన కిరణ్‌కుమార్‌రెడ్డి గారి పేరట మిగిలిన వారికి నమస్కారాలు చెబుతారా? స్థానిక నాయకులకు పనులు చేయమని చెప్పినప్పుడు ముఖ్యమంత్రి పేరట చేయమని చెబుతారా? ఆయన పేరట వేడుకొంటారా? అలా వేడుకొంటే అంత కంటే హాస్యాస్పదముంటుందా? ఆలోచించాలి! అలా తమకంటే ఉన్నతుడైనవారి పేరున ఎవరికైనా నమస్కారాలైనా, వేడుకొనుటైనా తగునా? తగదు సుమా! అలా చెబితే అది వారి అవివేకాన్నే తెలుపుతుంది.


- బ్రదర్ వైకెయార్

కారు, స్కూటరు తదితర వాహనాలు, మేడలు, ఆస్తులు అంతస్తులు, హోదాలు, అధికారాలు మొదలగు లోకసంబంధమైనవే కావాలని అడుక్కొనుట మీ ప్రార్థనల్లో ముఖ్యాంశాలైతే మీరు చేసే ప్రార్థన దేవునికి కాదు.. అది దేవునికి సంబంధం లేనిది. అవి సాతానుకు సంబంధించినవి. వాటిని అడుక్కొనుట సాతానును కోరుకొనుటయే. సందేహాలుంటే ఉత్తరం వ్రాయండి.

ఎలా చెప్పినా పర్వాలేదులే అనుకోకండి. దేవుడు చెప్పినట్లే అనుసరించాలి

## తెలుసుకుందాం!

★ జ్ఞానుల పెదవులు తెలివిని వెదజల్లును



❖ స్ట్రాబెర్రీలలో సగటున 200 విత్తనాలు ఉంటాయి

❖ కత్తెర కనిపెట్టింది ప్రపంచ ప్రఖ్యాత చిత్రకారుడైన లియోనార్డో డావెన్సీ.


❖ బార్బీ బొమ్మ ప్రాణమున్న మనిషయితే ఆమె కొలతలు 39-23-33గా ఉంటాయి.

❖ 1986లో ఆధునిక ఒలంపిక్స్ ప్రారంభం అయినప్పటి నుంచి గ్రీస్, ఆస్ట్రేలియాలు మాత్రమే అన్ని ఆటల్లో పాల్గొంటున్నాయి.


❖ ఏథెన్స్‌లో జరిగిన తొలి ఒలంపిక్స్‌లో పాల్గొన్న దేశాల సంఖ్య 9 మాత్రమే.

❖ నీటిలో అతి వేగంగా పెరిగే మొక్క విక్టోరియా. దీని ఆకులు రోజుకు అడుగు పొడవు పెరుగుతూ ఉంటాయి.

❖ కౌబాయ్ షూస్, బెల్ట్ తయారయ్యేది టర్కీకోడి చర్మంతో.



❖ కేరెట్ ఇంగ్లీష్ కూర అనుకుంటారు చాలామంది. కానీ దాన్ని మొదట పండించింది ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్, దక్షిణ ఇరాక్ సరిహద్దు ప్రాంతాల్లో.



❖ మన కళ్లు పుట్టినప్పటి నుంచి ఒకే సైజ్‌లో ఉంటాయి కానీ ముక్కు, చెవులు మాత్రం పెరుగుతూనే ఉంటాయి.

❖ ఆస్ట్రేలియాలోని ఉత్తరభాగంలో ఉన్న కూబర్ పెడీ ప్రజలు వేసవికాలం వచ్చిందంటే భూగర్భంలోని ఇళ్లకు వెళ్లిపోతారు.

❖ మేకలు తిని విసర్జించిన అర్గాన్‌పండ్ల విత్తనాలతో వంటనూనే తయారు చేస్తారు.

❖ ప్రతి 20 మందిలో ఒకరికి ఒక పక్కటెముక ఎక్కువగా ఉంటుంది.

❖ కాల్గేట్ కంపెనీ మొదట పేస్ట్‌ను తయారు చేసినపుడు గాజు జాడీలో పెట్టి అమ్మేది.

❖ లిప్‌స్టిక్‌లలో చేప పొలుసులు వాడతారు.

❖ వెల్లుల్లితో తయారుచేసిన వంటకాల్ని మాత్రమే అమ్మే రెస్టారెంట్ ఒకటి స్టాక్‌హోమ్ నగరంలో ఉంది. కేక్ కూడా వెల్లుల్లితో తయారు చేసిందే అమ్ముతారక్కడ.


❖ కంబోడియాలో ఒక నది సంవత్సరానికి ఆరు నెలలు ఉత్తరానికి, మిగతా ఆరు నెలలు దక్షిణానికి ప్రవహిస్తుంది. దాని పేరు టాన్లేశాప్.

❖ ఇటలివాసుల లక్కీనెంబర్ 13.

❖ ప్లాస్టిక్ పరిశ్రమ స్థాపకుడు లియోహెడ్రిక్ బికెలాండ్.

❖ ఆఫ్రికాలో అతి పొడవైన నగరం కైరో.

❖ మనిషి రోజుకి సగటున 15 సార్లు నవ్వుతాడు.



# శ్రీమతి పద్మలత సుకుమార్ ఇక లేరు



12-05-1957 15-11-2011

<u>విజయనగరం :</u> స్థానిక నీలయమ్మ సత్రం ప్రాంతంలో 70 దశకాల్లో ప్రారంభించబడిన సేవకు ఓ స్థంభమే శ్రీమతి పద్మలత సుకుమార్ అని వారి నెరిగిన వారంటారు. ఈసేవకు ఆద్యులు వి.శర్మ. పెద్దాయన అని సిబిసియన్‌సి నాయకులు ఆయన్ను పిలుస్తుంటారు. ఈయనకిద్దరు కుమారులు. రెవ.సుకుమార్, రెవ.విజయకుమార్‌లు. రెవ.సుకుమార్ స్థానికంగా సేవచేస్తుంటే, రెవ. విజయకుమార్ బొబ్బిల్లో తండ్రితోబాటు ఉంటూ ఆయా ప్రాంతాల్లో ఎందరికో సహకారులుగా ఉంటూ సేవచేస్తుంటారని అక్కడి వారంటారు. బొబ్బిలి బాప్టిస్టు సంఘ పెద్దలకూడా రెవ.విజయకుమార్ సేవకు సాక్ష్యమిస్తుంటారు. బాప్టిస్టు ఆస్తులు ఎక్కువగా అన్యాక్రాంత మవకుండా ఉన్నా యని ఓ ప్రాంతాన్ని గురించి విన్నామంటే ఆ ప్రాంతం బొబ్బిలే అని బాప్టిస్టు నాయకులు చెబుతారు.

సుకుమార్‌ను ఎంతో కలచివేసిందని ఆయన సన్నిహితులు చెబుతుంటారు. ఆమె మరణించిన తర్వాత ఆ విషయాన్ని అందరికీ తెలిపేందుకే ఆయన వల్లకాలేదని తెలిసింది. ఆ భాధ్యతను శ్రీమతి పద్మలతతో కలసి చదువుకున్న 'సంఘమిత్ర' ఆర్.ఎస్.

ప్రాంతాల్లో సేవ బలంగా జరగాలని పాల్గొన్న వారేగాక ఆయా ప్రాంత కాపర్లు, విశ్వాసులూ కోరుకున్నారు. అందుకు తగిన శక్తి సామర్ధ్యాలను, వివేక, జ్ఞానాన్ని ప్రభువు సమృద్ధిగా వారికివ్వాలని ప్రార్ధిస్తామనీ కాపర్లు చెప్పారు.




వేదికపై ఆహూతులు & ఇన్‌సెట్లో ప్రసంగీకులు రెవ. జోసఫ్ ప్రకాశ్



రెవ. వి. సుకుమార్





అనుభవాన్ని పంచుకున్న ఆర్.ఎస్. జాన్, ముగింపు ప్రార్థన చేసిన శ్రీమతి ఆశాజాన్



హాజరైన ప్రముఖులు, కుటుంబీకులు, కాపర్లు, విశ్వాసులు

బ్రిటీషువారి కాలం నుంచి నడపింపబడుతున్న సేవ ఆగకుండా సాగుతుందంటే అందుక్కారణం పెద్దాయనగా అందరూ గౌరవంగా పిల్చుకొనే శర్మ మరియు వారి కుటుంబీకులే అని ఆ ప్రాంతీయులు చెబుతారు. అటువంటి కుటుంబానికి పెద్దకోడలుగా వచ్చి సేవలో మమేకమై చివరి వరకు కొనసాగారు శ్రీమతి పద్మలత. ఉన్నత చదువులు చదివి, విద్యావేత్తగా ఉంటూ సేవలో భర్తకు సహకారులుగా ఉన్నారామే. చివరి దినాల్లో అనారోగ్యంతో సేవలో కాస్త నెమ్మదించారు. అది రెవ. జాన్ చూచుకున్నారని రెవ.సుకుమార్ చెప్పారు. రాబోవు రోజుల్లో సేవ మరింత బలంగా చేయాలని రెవ.సుకుమార్ తన తుదిపలుకుల్లో చెప్పారు. 'సంఘమిత్ర' ఆర్.ఎస్.జాన్ దంపతులు, రెవ.సుకుమార్, రెవ.విజయకుమార్ కుటుంబీకులు, హితులు, సన్నిహితులు పాల్గొన్న వారిలో ఉన్నారు. విశాఖ యుపిఎఫ్ ఫౌండర్ బిషప్ డా.కె.జాన్‌పేటర్ కుటుంబీకులు పాల్గొన్నారు. వీరు కూడా పెద్దాయన శర్మ కుటుంబీకులే.

రాబోవు రోజుల్లో ఈ సంస్థ తరపున ఆయా

తల్లి తర్వాత తల్లి, నా వదిన శ్రీమతి పద్మలత అని రెవ. విజయకుమార్ చెప్పినప్పుడు ఆయన పడిన వేదన ఆయన స్వరంలో కనిపించింది.. వినిపించింది. అలాగే ఈ సంస్థకు సహకారులైన విదేశీ మిషనరీలు శ్రీమతి పద్మలత సుకుమార్ చనిపోయారని తెలిసి పంపిన సందేశాన్నీ చదివి వినిపించారు బొబ్బిలి సెంటినరీ బాప్టిస్ట్ సంఘ నాయకులు రెవ.విజయకుమార్.





## 'సంఘమిత్ర' దంపతులకు సన్మానం!

<u>విజయనగరం :</u> 'సంఘమిత్ర' ఆర్.ఎస్.జాన్, ఆశాజాన్ దంపతులకు పాస్టర్స్ ఫెలోషిప్‌ల వారు, సంఘస్థులు, విశ్వాసులు ఘనంగా సన్మానించారు. 'సంఘమిత్ర' డా. ఆర్.ఎస్.జాన్ 'గౌరవడాక్టరేట్' పట్టా పొందుట అందుకు ఒక కారణమైతే ఆయన శ్రీమతి ఆశాజాన్ సేవ నిమిత్తం మలేషియా పర్యటన దిగ్విజయంగా ముగించుకొని రావడం మరో కారణం.



- హైందవ సోదరుల తిరుగుబాటు
- 'హైందవ క్రైస్తవ్యం' పుస్తకంపై కేసు
- అరెస్ట్ వారెంట్ జారీ
- అజ్ఞాతంలో ఉండి ఆదివారాల బోధ
- తూ.గో.జిల్లా బలభద్రపురం వేదికైంది
- బెయిల్‌పై ఓఫీరు
- పి.డి. సుందర్రావు హస్తం?!
- ఓఫీర్ వర్గీయులు గరం గరం

*ఇరువర్గాల వాదన తదుపరి సంచికల్లో..*

## మర్మబోధకులా? అది మన కర్మ!

ఈ మధ్యకాలంలో 'బైబిల్లో మర్మాలు' చెబుతున్నామంటున్న వారెక్కువైపోతున్నారు. వారి బుర్రలోకొచ్చిందే ఓ పెద్ద మర్మమంటూ పబ్బం గడుపుకొంటున్నారు. అమాయకులైన విశ్వాసులకు బురిడీ కొట్టిస్తున్నారు. బైబిల్లోగల దైవోద్దేశ్యాలను గ్రహింపక విపరీతార్ధములను తీస్తున్నారు. రాష్టంలోనే ఎందరో అట్టివారున్నారు. వారు వారి మర్మబోధలు 'క్రైస్తవనాడు' పాఠకులకోసం ఇవ్వనున్నాం. వారెలా మర్మాన్ని విప్పి చెప్పారు? దైవోద్దేశ్యమెలా ఉంది? అని బైబిలును బట్టి ఇస్తాం సత్యమేంటో 'క్రైస్తవనాడు' పాఠకులకైనా తెలిస్తే మిగతావారికి తెలుపుతారన్న ఆసక్తే మమ్మల్ని ఈ విధంగా పురిగొల్పింది. ఎంతోమంది మాతో పంచుకున్న విషయమే ఈ శీర్షికకు కారణమైంది. మర్మబోధకులు చెప్పింది నిజంగా మర్మమేనా? వారి బుర్రలోకొచ్చింది చెప్పారా? లేక అది మన కర్మా? అన్నది వారి బోధను, వీలునుబట్టి వారి ఫోటోతో సహా ప్రచురిస్తాం.

<u>గమనిక :</u> మీ ప్రాంతంలో కూడా ఎవరైనా మర్మాలంటూ ఇష్టానుసారంగా బోధిస్తే 'క్రైస్తవనాడు' దృష్టికి తీసుకురండి. తప్పుడు బోధలే క్రీస్తుకు, మనకు ఈ సమాజంలో చెడ్డపేరు తెచ్చేందుకు కారణమౌతున్నాయి. వాటిని అరికట్టాలి. లేకుంటేక్రైస్తవంపై బురదజల్లే వారు మరెక్కువైపోతారు. - బ్రదర్ వై. కనక రాజు



*Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, Flat No. 208,Ramya Residency, Ambedkar Nagar, Arilova, Visakhapatnam - 530 040, Andhra Pradesh.*
*Ph : 9346960601,9490266640. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at Vinay Offset Printers, Amaravathi Hotel Lane, Dabagardens, Visakhapatnam - 20*